Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU




అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 316 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

ఆదివారం, 2 - 8 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

# ఉత్తరాంధ్ర... ఇకపై ఉత్తమ ఆంధ్ర

**- భోగాపురం విమానాశ్రయంతో ఉత్తరాంధ్రకు కొత్త దశ - ఎయిర్ పోర్టుకు నాడు కొబ్బరి కాయ కొట్టాం... నేడు గుమ్మడి కాయ కట్టాం - మోదీ నాయకత్వంలో రాష్ట్ర పునర్నిర్మాణానికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం - ఉత్తరాంధ్రలో ఇరిగేషన్ అభివృద్ధి చేస్తాం... 8 ప్రాధాన్యత ప్రాజెక్టులను పూర్తి చేస్తాం - వంశధార-గోదావరి నదులను అనుసంధానిస్తాం - అభివృద్ధిని అడ్డుకున్న పార్టీ అడ్రస్ లేకుండా పోయింది - మోదీలాంటి నాయకుడు దేశానికి లభించడం అదృష్టం - 2047 వికసిత్ భారత్ మోదీతోనే సాధ్యం - భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవ సభలో సీఎం చంద్రబాబు**

**- అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభించిన ప్రధాని మోదీ - రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు రాత్రి-పగలు కష్టపడుతున్నారన్న ప్రధాని మోదీ**











**భోగాపురం, (రాజధాని వార్తలు):** ఉత్తరాంధ్ర ఇకపై అభివృద్ధిలో ఉత్తమ ఆంధ్రగా ఉండబోతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవంతో ఉత్తరాంధ్ర దశ–దిశ మారబోతోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది పలికిన ట్టేననని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. విజయనగరం జిల్లా భోగాపురంలో శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. భోగాపురం విమానాశ్రయం కోసం భూములు ఇచ్చిన రైతులే ఉత్తరాంధ్ర కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్రకు మణిహారమని, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరును విమానాశ్రయానికి పెట్టడం గర్వకారణమన్నారు. ఉత్తరాంధ్రకు చెందిన జీఎంఆర్ సంస్థ నిర్మించిన ఈ విమానాశ్రయం ప్రాంత సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటుతోందన్నారు. ఈ ప్రాజెక్టుకు పునాది వేసిన మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు, ప్రస్తుతం కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఇద్దరూ ఉత్తరాంధ్ర వారేనని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. సముద్రం, కొండల నడుమ నిర్మితమైన భోగాపురం విమానాశ్రయం దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందుతుందని చెప్పారు. విశాఖ నుంచి భోగాపురం వరకు బీచ్ కారిడార్ నిర్మిస్తున్నామని, శంషాబాద్ విమానాశ్రయం తెలంగాణ రూపురేఖలు మార్చినట్లే భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర దశ, దిశను మార్చబోతోందని ముఖ్యమంత్రి అన్నారు.

**ఉత్తరాంధ్రకే వలస వచ్చే రోజులొచ్చాయి**

ప్రధాని మోదీ సహకారంతో... కేంద్రం అందిస్తున్న తోడ్పాటుతో గత రెండేళ్లలో ఉత్తరాంధ్రలో 189 ప్రాజెక్టులకు రూ.6.13 లక్షల కోట్ల పెట్టుబడులు సమీకరించామని, వాటి ద్వారా 5.57 లక్షల ఉద్యోగాలు వస్తాయని సీఎం తెలిపారు. ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు సెంటిమెంట్ నిలబెట్టింది ప్రధాని నరేంద్ర మోదీనేనని చెప్పారు. అలాగే విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రత్యేక ఆర్థిక వెసులుబాటు కలిగించి...స్టీల్ ప్లాంట్ పునర్ వైభవం సాధించేలా ప్రధాని సహకరిస్తున్నారని సీఎం తెలిపారు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రధాని సహకరించారన్నారు. మూడేళ్లలో రూ.2,784 కోట్లతో 8 సాగునీటి ప్రాజెక్టులు పూర్తవుతాయని, 65 ఏళ్లుగా పెండింగులో ఉన్న నేరడి బ్యారేజీకి అనుమతులు వచ్చాయని... దానికి నిధులు కేటాయించామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ నెల 14న గోదావరి నీటిని అనకాపల్లికి తీసుకు వస్తామని, వంశధార–గోదావరి అనుసంధానం కూడా చేపడతామని వెల్లడించారు. పర్యాటకం, ఫార్మా, రేర్ ఎర్త్ ఖనిజాలు, జాతీయ రహదారులు, ఆధ్యాత్మిక పర్యాటకానికి ఉత్తరాంధ్ర కేంద్రంగా మారుతుందని చెప్పారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి మారి, భవిష్యత్తులో ఉత్తరాంధ్రకే వలసలు వచ్చే రోజులు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

**ప్రధాని చేతుల మీదుగానే పోలవరం టు అమరావతి**

విశాఖ ఉక్కు పరిరక్షణ, విశాఖ రైల్వే జోన్, పోలవరం, అమరావతికి కేంద్ర సహకారం అందించిన ప్రధాని మోదీకి చేస్తారని కృతజ్ఞతలు తెలిపారు. 2027 నాటికి పోలవరం పూర్తిచేసి ప్రధాని చేతుల మీదుగా జాతికి అంకితం చేస్తామని, అలాగే 2028 నాటికి అమరావతి తొలి దశను పూర్తి చేసి ప్రధానితో ప్రారంభింప చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. రెండేళ్ల క్రితం విధ్వంసమైన రాష్ట్రాన్ని ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తాను, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి పునర్నిర్మిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని చెప్పారు. ఒకప్పుడు "ఎర్రబస్సే రాదు" అని వెక్కిరించిన చోట నేడు ప్రపంచస్థాయి ఎయిర్‌బస్ దిగుతోందని, అభివృద్ధిని అడ్డుకున్నవారు అడ్రస్ లేకుండా పోయారని వ్యాఖ్యానించారు.

**మోదీ విధానం 'నేషన్ ఫస్ట్'**

ప్రపంచం ఐటీ నుంచి ఏఐ వైపు అడుగులు వేస్తున్న సమయంలో దేశానికి ప్రధాని మోదీ లాంటి సమర్థ నాయకుడు అవసరం ఉందని సీఎం అన్నారు. డిజిటల్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, ఆయుష్మాన్ భారత్, జల్ జీవన్ మిషన్ వంటి కార్యక్రమాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్‌ను నాలుగో స్థానానికి తీసుకొచ్చారని కొనియాడారు. ప్రపంచ దేశాల ముందు భారతదేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పిన నాయకుడు మోదీనేనని అన్నారు. ప్రపంచంలో వివిధ ప్రాంతాల్లో జరుగుతన్న యుద్ధాల వల్ల భారత దేశంపై ఆ ప్రభావం పడకుండా చూడడంలో ప్రధాని మోదీ సక్సెస్ అయ్యారని గుర్తు చేశారు. వివిధ దేశాల ప్రజలు సరైన నాయకత్వం కోసం.. సరైన నాయకుడు కోసం ఎదురు చూస్తున్న తరుణంలో... భారత దేశానికి మోదీ రూపంలో అద్భుతమైన నాయకత్వం లభించిందని... ఇది దేశ ప్రజల అదృష్టమన్నారు. క్లిష్ట కాలంలో కూడా 144 కోట్ల భారత ప్రజల ఆశలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో ప్రధాని మోదీ ఒక్కరి వల్లే సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. మోదీని విమర్శించే వారికి కూడా ఆయన చేసిన మంచి... దేశానికి చేసిన సేవలు తెలుసని చెప్పారు. ప్రధాని మోదీకి దేశ ప్రజలందరూ అండగా నిలవాల్సిన అవసరం ఉందని చెప్పారు. తన ఐదు దశాబ్దాల రాజకీయ జీవితంలో నరేంద్ర మోదీ వంటి నాయకుణ్ని చూడలేదని, "రైట్ టైమ్... రైట్ ప్లేస్... రైట్ మ్యాన్" మోదీయేనని వ్యాఖ్యానించారు.

**ఎయిర్ పోర్ట్ టెర్మినల్లో కళాకృతులను ఆసక్తిగా తిలకించిన ప్రధాని**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అల్లూరి (మిగతా 8వ పేజీలో)

## శెహభాష్..లోకేష్..మంత్రి నారా లోకేష్ భుజం తట్టిన ప్రధాని మోదీ



**భోగాపురం, (రాజధాని వార్తలు):** నువ్వు చాలా బాగా పనిచేస్తున్నావు.. శెహభాష్..లోకేష్ అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ భుజం తట్టారు. భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం చేసిన అనంతరం బయలుదేరిన ప్రధానికి నారా లోకేష్ వీడ్కోలు పలికారు. ఆప్యాయంగా భుజం తట్టిన ప్రధాని..బాగా పనిచేస్తున్నావు..ఇదే వేగం, స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. గతంలోనూ ఏపీలో ప్రధాని మోదీ పాల్గొన్న కార్యక్రమాలు విజయవంతం చేయడం, యోగాంధ్ర రికార్డు సాధనలో కీలక పాత్ర పోషించిన లోకేష్ కృషిని అప్పట్లో ప్రధాని మెచ్చుకున్నారు.

## తెలంగాణ రైజింగ్..కొత్త శిఖరాలకు రాష్ట్రం



**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** తెలంగాణ ఆర్థికాభివృద్ధి కొత్త శిఖరాలను అధిరోహిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిందని, గతేడాదితో పోలిస్తే రూ.38,900 పెరిగిందని ఆయన వెల్లడించారు. ఒకే ఏడాదిలో 10.23 శాతం వృద్ధి నమోదు చేయడం తెలంగాణ ఆర్థిక వృద్ధికి నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన వార్తా కథనం సంబంధిత స్క్రీన్ షాట్‌ను ఎక్స్‌లో షేర్ చేశారాయన. దేశంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలిచిందని పేర్కొంటూ.. పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పన, పరిశ్రమల అభివృద్ధి, ఆర్థిక వృద్ధి కారణంగానే ఈ ఫలితాలు సాధ్య మయ్యాయని తెలిపారు. విధానపరమైన పాలన, పారదర్శక నిర్ణయాలు, పెట్టుబడులకు అనుకూల వాతావరణం వల్ల తెలంగాణ అభివృద్ధి వేగంగా సాగుతోందని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ అభివృద్ధి ఫలాలు ముఖ్యంగా మహిళలు, రైతులు, యువతకు చేరుతున్నా యని ఆయన పేర్కొన్నారు. గత దశాబ్దంలో నెలకొన్న నిరాశను తొలగించి ప్రజల్లో కొత్త ఆశావాదాన్ని నింపామని, తెలంగాణను దేశంలో అభివృద్ధికి ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రానున్న సంవత్సరాల్లో మరిన్ని పెట్టుబడులు, ఉపాధి అవకాశాలతో తెలంగాణ మరింత పురోగతి సాధిస్తుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

## అమరావతి రైతులకు 109 రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు





**అమరావతి, (రాజధాని వార్తలు):** ప్రజారాజధాని అమరావతి నిర్మాణానికి భూములిచ్చిన తుళ్లూరు, నేలపాడు, రాయపూడి, బోరుపాలెం, లింగాయపాలెం, వెలగపూడి గ్రామాలకు చెందిన రైతులకు శనివారం 2026 ఆగస్టు 1న రాయపూడిలోని ఏపీ సిఆర్డిఏ కార్యాలయంలో ఈ– లాటరీ విధానం ద్వారా 109 రిటర్నబుల్ ప్లాట్లను కేటాయించారు.

రాజధాని నిర్మాణానికై ఇటీవల భూములు ఇచ్చిన రైతులకు, అలాగే గతంలో ప్లాట్లు పొంది..అట్టి ప్లాట్లు వీధి పోటు, కోర్ట్ కేసులు, భూసేకరణ చేయాల్సిన స్థలాలలో ప్లాట్లు పొందిన వారి తెలియజేసిన విజ్ఞప్తులను పరిశీలించి అర్హులైన రైతులకు ప్రత్యామ్నాయ ప్లాట్లను ఈ– లాటరీ ద్వారా ఈ రోజు కేటాయించడం జరిగింది. కార్యక్రమానికి హాజరైన రైతుల సమక్షంలో ఆన్‌లైన్ ర్యాండమ్ సిస్టం ద్వారా నివాస, వాణిజ్య ప్లాట్లకు ముందుగా ట్రైల్ రన్ వేసిన అనంతరం ప్రత్యక్ష లాటరీ ప్రక్రియను చేపట్టడం జరిగింది. రిటర్నబుల్ ప్లాట్లు పొందిన రైతులకు APCRDA డైరెక్టర్(ల్యాండ్స్)– క్యాపిటల్ సిటీ కె.ఎస్.భాగ్యరేఖ, ఇతర ముఖ్య అధికారులతో కలసి ప్రొవిజనల్ సర్టిఫికెట్లు అందజేశారు. మొత్తంగా 25 మంది రైతులకు శనివారం 109 ప్లాట్లను కేటాయించారు. వీటిలో 74 రెసిడెన్షియల్ ప్లాట్లు కాగా, 35 కమర్షియల్ ప్లాట్లు. ఈ కార్యక్రమం నిర్వహించిన భాగ్యరేఖ..రిటర్నబుల్ ప్లాట్లు పొందిన రైతులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరతిగతిన పూర్తి చేసుకోవాలని కోరారు. ప్లాట్లు పొందిన రైతులు భౌగోళికంగా వారికి ప్లాట్లు ఎక్కడ కేటాయించబడ్డాయో వివరించడానికి జి.ఐ.ఎస్. సిబ్బంది, గ్రామ సర్వేయర్లు సహకరిస్తారన్నారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జి.సాయి శ్రీనివాస నాయక్, పి.పద్మావతి, జి.మురళీధర్, ఎం.శేషిరెడ్డి, ప్లానింగ్, ల్యాండ్స్, GIS విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

## సౌత్ కోస్టల్ రైల్వే జీఎం మాథుర్‌ను కలిసిన ఎంపీ శివనాథ్

**విజయవాడ, (రాజధాని వార్తలు):** సౌత్ కోస్టల్ రైల్వే జీఎం మాథుర్‌ను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) శనివారం కలిశారు. జీఎం మాథుర్‌ను కలిసి పలు కీలక అంశాలపై చర్చించామని తెలిపారు. కొండపల్లి రైల్వేస్టేషన్‌ను కూడా అమృత్ భారత్ కింద అభివృద్ధి చేయాలని అడిగామని చెప్పారు. విజయవాడ చుట్టు పక్కల రైల్వే సమస్యల గురించి తెలిపామని అన్నారు. విజయవాడకు ట్రాఫిక్ సమస్య తీరేలా 8 ఆర్వోబీల ఏర్పాటు గురించి మాట్లాడామని తెలిపారు. ఎర్రకట్ట వంతెన పశ్చిమ, సెంట్రల్ నియోజకవర్గాలకు అతి ముఖ్యమని చెప్పుకొచ్చారు. గుణదల LC–8 కూడా చాలా అవసరమని తెలిపామని ఎంపీ శివనాథ్ అన్నారు. విజయవాడ రైల్వేస్టేషన్ అభివృద్ధికి టెండర్లు వేసినా ఎవరూ రాలేదని చెప్పారు. కేంద్ర రైల్వేమంత్రిని ఎంపీలందరం కలిసి విజయవాడను అమృత్ భారత్ కింద అభివృద్ధి చేయాలని కోరుతామని అన్నారు. విజయవాడ – బెంగళూరు వయా గుత్తి రైల్వేలైన్ కావాలని కేంద్రమంత్రిని తాము అడుగుతామని ఎంపీ శివనాథ్ పేర్కొన్నారు.

# దుగరాజపట్నం మెగా షిప్ బిల్డింగ్ క్లస్టర్ ఎప్పుడు?


**- పార్లమెంట్‌లో ప్రశ్నించిన నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి**
**- దుగరాజపట్నం ప్రాజెక్టు పురోగతి, అంచనా వ్యయంపై వివరాలు కోరిన ఎంపీ**
**- ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 29,254 కోట్లు అని వెల్లడించిన కేంద్ర ప్రభుత్వం**



**తిరుపతి, (రాజధాని వార్తలు):** తిరుపతి జిల్లా దుగరాజపట్నంలో ప్రతిపాదిత మెగా షిప్‌బిల్డింగ్, షిప్ రిపేర్ క్లస్టర్‌కు సంబంధించిన పురోగతి, ప్రాజెక్టు అంచనా వ్యయం, పనులు ప్రారంభమయ్యే కాలపరిమితిపై నెల్లూరు లోక్‌సభ సభ్యులువేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పార్లమెంటులో లిఖితపూర్వకంగా ప్రశ్నించారు. ఎంపీ వేమి రెడ్డి ప్రశ్నలకు కేంద్ర పోర్టులు, నౌకాయాన, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ శుక్రవారం లిఖితపూర్వ కంగా సమాధానం ఇచ్చారు. దుగరాజపట్నం వద్ద గ్రీన్‌ఫీల్డ్ షిప్‌బిల్డింగ్ క్లస్టర్‌ను ఏర్పాటు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదిం చిందని కేంద్ర మంత్రి తెలిపారు. ఈ క్లస్టర్ అభివృద్ధి కోసం విశాఖపట్నం పోర్ట్ అథారిటీ, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు సంయుక్తంగా 'నేషనల్ షిప్‌బిల్డింగ్ అండ్ హెవీ ఇండస్ట్రీస్ పార్క్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్' పేరుతో ప్రత్యేక ప్రయోజన సంస్థను ఏర్పాటు చేసినట్లు వివరించారు. NSHIPAP దరఖాస్తు ఆధారంగా, 2026 మే నెలలో కేంద్ర నౌకాయాన మంత్రిత్వ శాఖ ఈ గ్రీన్‌ఫీల్డ్ షిప్‌బిల్డింగ్ క్లస్టర్ అభివృద్ధికి సూత్రప్రాయంగా ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. ప్రాథమిక టెక్నో-ఎకనామిక్ ఫీజిబిలిటీ రిపోర్టు ప్రకారం.. ఓడరేవు, నౌకా నిర్మాణం, మరమ్మ తుల కేంద్రం, సముద్రపు మౌలిక వసతులు, ల్యాండ్ డెవలప్ మెంట్, ఇతర సదుపాయాలతో కూడిన ఈ ప్రాజెక్టు మొత్తం అంచనా వ్యయం సుమారు రూ. 29,254 కోట్లుగా లెక్కించినట్లు కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. సమగ్ర ప్రాజెక్టు నివేదిక ఖరారు కావడం, సరైన యాంకర్ షిప్‌యార్డ్ భాగస్వామ్యం లభించడం ఆధారంగా ఈ ప్రాజెక్టుకు తుది ఆమోదం లభించి, పనులు వేగవంతం అవుతాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. రాయల సీమ, దక్షిణ కోస్తా ప్రాంతాల్లో పారిశ్రామికాభివృద్ధికి, భారీ పెట్టుబడుల ఆకర్షణకు, వేలాది ఉద్యోగాల కల్పనకు దోహదప డనున్న ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు పురోగతిని వేగవంతం చేయాలనే ఉద్దేశంతో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పార్లమెంట్ వేదికగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లారు.

# కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు

**- సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే నెంబర్ 1గా ఏపీ**
**- శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**
**నాయకత్వంలో సమగ్ర అభివృద్ధి దిశగా సర్వేపల్లి**





**వెంకటాచలం, (రాజధాని వార్తలు):** వెంకటాచలం మండలం గుడ్లూరువారిపాళెంలో నిర్వహించిన రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డిమొదట ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, ప్రజలకు జరిగిన లబ్ధిని రాజగోపాల్ రెడ్డి వివరించినారు.

**అనంతరం లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ**

ఎస్సీ, ఎస్టీల నివాసాలపై ఏర్పాటు చేసిన సోలార్ యూనిట్ల పరిశీలన, తాగునీటి అవసరాలకు బోరు ఏర్పాటుకు హామీ జిల్లా పరిషత్ హైస్కూలును సందర్శించి, విద్యార్థుల అవసరాలపై ఆరా..మైదానాన్ని అభివృద్ధి చేయడంతో పాటు క్రీడావసతులు కల్పిస్తానని మాటిచ్చిన రాజగోపాల్రెడ్డి భరోసా ఇచ్చారు.

# నెల్లూరు చేనేత జౌళి శాఖ ఏడి ఐజయ్యకు పదవీ విరమణ సన్మానం

**- విధి నిర్వహణలో ఐజయ్య సేవలు ఎనలేనిది - చేనేత సంఘాలు ప్రతినిధులు**







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు చేనేత జౌళి శాఖ ఉపసం చాలకులు ఐజయ్య పదవి విరమణ సందర్భంగా చేనేత సంఘాల ప్రతినిధులు మరియు బీసీవై పార్టీ జిల్లా అధ్యక్షులు బుధవరపు బాలాజీ ఐజయ్యను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిసి పార్టీ జిల్లా అధ్యక్షులు బుధవరపు బాలాజీ మాట్లాడుతూ చేనేతలకు అన్ని విధాలుగా తన ఉద్యోగ ప్రయాణంలో సహాయ సహకారాల అందించారని ఆయన సేవలను కొనియాడారు. పదవి విరమణ తర్వాత ఆయన సంతోషంగా ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలో పద్మశాలి సంఘం గౌరవ సలహాదారులు చింతలపూడి పెంచలయ్య, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు గుత్తికొండ శ్రీనివాసులు మరియు బిసి పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సోమ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవ సభ విజయవంతం

**- ఏపీ ఈ ఎమ్ సీ ఎల్ చైర్మెన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి**





**భోగాపురం, (రాజధాని వార్తలు):** సాలూరు నియోజకవర్గం ప్రజలకు గజపతినగరం ఏఎంసి మార్కెట్ యార్డ్‌లో భోజన సదుపాయాలు ఆగస్టు 1న భోగాపురంలో నిర్వహించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ సభ విజయవం తంగా పూర్తయ్యిందని ఏపీ ఈ ఎమ్ సీ ఎల్ చైర్మెన్ పోలం రెడ్డి దినేష్ రెడ్డి అన్నారు. ఈ మహత్తర కార్యక్రమానికి భారీ సంఖ్యలో హాజరైన ప్రజలు, నాయకులు, కార్యకర్తలు సభ అనంతరం గజపతినగరం ఏఎంసి మార్కెట్ యార్డ్‌కు చేరుకున్నారు. సాలూరు నియోజకవర్గ శాసనసభ్యుల గుమ్మిడి సంధ్యారాణి ఆధ్వర్యంలో, గజపతినగరం ఏఎంసి మార్కెట్ యార్డ్‌లో విచ్చేసిన ప్రజలు, నాయకులు, కార్యకర్తలందరికీ విస్తృతంగా భోజన సదుపాయాలు కల్పించడం జరిగింది.

శుభ్రత, నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ భోజన పంపిణీ కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించాము.సభకు విచ్చేసిన ప్రతి ఒక్కరూ సౌకర్యంగా, సంతృప్తిగా భోజనం చేయ గలిగే విధంగా అన్ని ఏర్పాట్లు చేయబడినాయని చెప్పారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియచేసారు.

# సేవల్లో అలుపెరగని బెజవాడకు ఏ ఎమ్ సీ పట్టంతో హర్షం

**- పెద్దలు నుండే రాజకీయ కుటుంబంలో ప్రాధాన్యత ఇచ్చిన వేమిరెడ్డి దంపతులకు కృతజ్ఞతలు**






**విడవలూరు, (రాజధాని వార్తలు):** ఊటుకూరు గ్రామంలో తాతలు కాలము నునుండి పెద్ద రాజకీయ కుటుంబంగా పేరొందిన బెజవాడ వికాస్ వంశీ కృష్ణ రెడ్డిని ఆయన చిత్తశుద్దిని సేవలను గుర్తించి వేమిరెడ్డి పుణ్యదంపతులు కోవూరు ఏ ఎమ్ సీకి పట్టం కట్టడం పట్ల అందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు బాషా యూత్ ఫౌండేషన్ వనమాల జనార్ధన్ రావు అన్నారు. పిన్నవయసు నుండి బెజవాడ వంశీ అమ్మ నాన్న రామిరెడ్డి కృష్ణ రెడ్డి, ఆనాడే టీడీపీ లో ఎంపీపీగా పని చేసిన సంఘటనలు ఉన్నాయి. వంశీ మేన మామ విజయ బాను రెడ్డి పలు మార్లు కోవూరు ఏ ఎం సీ పగ్గాలు చేపట్టి నియోజకవర్గంలో గుర్తింపు పొందారు. మేనమామ బాటలోనే మేనల్లుడు వంశీ నాడు వేమిరెడ్డి దంపతులు అండతో కోవూరు ఏ ఎమ్ సీ పగ్గాలను చేపట్టడం వల్ల ఒక ప్రత్యేక సం తరించుకొందని వనమాల అన్నారు. నిరంతరం ప్రజలకు సేవా దృక్పథముతోనే ముందుకు సాగుతున్నారు. రాజకీయ ఒత్తిళ్ళు కు గురి కాకుండా బెజవాడ తనదైన శైలిలో పగ్గాలు చేపట్టారు. ఊటుకూరు అనగానే గుర్తు వచ్చేది బెజవాడ వంశీ అని చెప్ప వచ్చు. దీంతో కూటమి నేతలు అందరూ స్థానిక నేతలు వంశీకి వెల్లువెత్తిన అభినందనలు తెలిపారు. వనమాల జనార్దన్ రావుతో పాటు రామలింగేశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి సభ్యులు కటారి సుబ్రహ్మణ్యం, స్థానిక నేతలు కొందరు వంశీకి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో పద వులు అలంకరించాలని ఆకాంక్షించారు.

# వేమిరెడ్డితోనే కోవూరు అభివృద్ధి సంక్షేమం : కోవూరు మైనార్టీ ప్రెసిడెంట్ జహంగీర్

**కోవూరు, (రాజధాని వార్తలు):** ఎంపీ ప్రభాకర్ రెడ్డి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితోనే సంక్షేమము అభివృద్ధి సాధ్యం అని కోవూరు మైనార్టీ ప్రెసిడెంట్ జహంగీర్ అన్నారు. కోవూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత పెద్దలు వేమిరెడ్డి ప్రశాంతమ్మ ఆదేశాలతో జొన్నవాడ దేవస్థానం చైర్మన్ తిరుమూరు అశోక్ రెడ్డి సూచనలతో శనివారం పోతిరెడ్డిపాలెం గ్రామంలోని శ్రీసాలు చింతలు ప్రాంతంలో, ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి పెన్షన్స్ నగదును లబ్ధిదారులకు అందజేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రసన్నకుమార్ పోతిరెడ్డిపాలెం గ్రామ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ బాబు తదితరులు ఉన్నారు.



# చెప్పింది చేశాం... చేసిన అభివృద్ధే ప్రతిపక్షాలకు మా సమాధానం

## - కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి - నార్త్‌రాజుపాళెంలో 'రెండేళ్ల నమ్మకం- అభివృద్ధి, సంక్షేమం' ఇంటింటి ప్రచారం - రెండేళ్లలో రూ.2.41 కోట్ల అభివృద్ధి, సంక్షేమం - రూ.45 కోట్ల నార్త్‌రాజుపాళెం ఫ్లైఓవర్‌కు త్వరలో టెండర్లు





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** అభివృద్ధి పనులు చేయకుండానే ప్రజల్లోకి వెళ్తున్నామని ప్రతిపక్ష నేతలు చేస్తున్న విమర్శలకు, రెండేళ్లలో చేసిన అభివృద్ధి పనులే సమాధానమని కోవూరు శాసన సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దాదాపుగా అమలు చేసి, అభివృద్ధి-సంక్షేమ ఫలితాలతోనే ప్రజల ముందుకు వస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం కోవూరు నియోజకవర్గంలోని నార్త్‌రాజుపాళెంలో నిర్వహించిన 'రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం' ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గారు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానికులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు మేలు చేశామన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లులా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పాలన సాగిస్తోందని చెప్పారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రతి నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే సామాజిక భద్రతా పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. వృద్ధులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేల పెన్షన్ అందిస్తున్నామని చెప్పారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, దీపం–2, మత్స్యకారుల సేవలో, ఆటో సేవలో వంటి పథకాల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుస్తున్నామని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారమే మెగా డీఎస్సీ నిర్వహించి 16 వేల మందికి ఉద్యోగాలు కల్పించామని, వివాదాస్పద ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. రీసర్వేలు నిర్వహించి భూ సమస్యలను పరిష్కరిస్తున్నామని, అంగన్‌వాడీ సిబ్బందికి కూడా తల్లికి వందనం వర్తింపజేశామని తెలిపారు. పూర్తి స్థాయి ఫీజు రీయింబర్స్‌మెంట్, అన్నా క్యాంటీన్లు, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని చెప్పారు. రాష్ట్రం తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో ఉన్న సమయంలో కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిందని, అయినప్పటికీ రెండేళ్లలోనే దాదాపు అన్ని ఎన్నికల హామీలను అమలు చేశామని తెలిపారు. ఇంకా మూడేళ్ల పాటు ప్రజలకు మరింత మేలు చేసే కార్యక్రమాలను అమలు చేస్తామని చెప్పారు. కూటమి నాయకులు ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ పనితీరును వివరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

**నార్త్‌రాజుపాళెంలో రూ.2.41 కోట్ల అభివృద్ధి**

గత రెండేళ్లలో నార్త్‌రాజుపాళెం పంచాయతీలో వివిధ శాఖల ద్వారా మొత్తం రూ.2.41 కోట్ల విలువైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇరిగేషన్ శాఖ ద్వారా రూ.17 లక్షలతో గుర్రపుడెక్క తొలగింపు, రెగ్యులేటర్ మరమ్మతులు చేపట్టగా, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ.87 లక్షలతో మూడు సీసీ రోడ్లు, రెండు విలేజ్ హెల్త్ క్లినిక్‌లు నిర్మించారు. విద్యుత్ శాఖ ద్వారా రూ.79 లక్షలతో ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద 40 ఇళ్లకు సోలార్ రూఫ్‌టాప్ కనెక్షన్లు కల్పించారు. ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ద్వారా రూ.16 లక్షలతో తాగునీటి పైపులైన్లు, బోరు, పంపుసెట్ ఏర్పాటు చేశారు. వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీఎస్‌ఆర్ నిధులతో రూ.20 లక్షల వ్యయంతో జెడ్పీ హైస్కూల్లో వాటర్ ప్లాంట్, అదనపు తరగతి గదులు, వంటగది పునరుద్ధరణ చేపట్టారు. అదేవిధంగా సొంత ఇంటి స్థలాలు ఉన్న 47 కుటుంబాల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 20 పేద కుటుంబాలకు రూ.22 లక్షల ఆర్థిక సాయం అందించినట్లు వెల్లడించారు.

**త్వరలో రూ.45 కోట్ల ఫ్లైఓవర్**

నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో నార్త్‌రాజుపాళెం ఫ్లైఓవర్ నిర్మాణానికి రూ.45 కోట్లతో త్వరలో టెండర్లు పిలవనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అలాగే నార్త్‌రాజుపాళెం–తాటాకులదిన్నె రోడ్డుకు రూ.2.80 కోట్లతో పనులు కొనసాగుతున్నాయని, టపాతోపు–కోవూరు రోడ్డు ప్యాచ్ వర్క్‌కి రూ.25 లక్షలు ఇప్పటికే మంజూరయ్యాయని చెప్పారు. రైతులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించేలా ఏఎంసీ ఆధ్వర్యంలో రైతు బజార్ ఏర్పాటుకు అనుమతులు లభించాయని, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. ఇంటింటి ప్రచారం సందర్భంగా స్థానికులు రోడ్లు, కాలువల నిర్మాణంపై సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగా, ఇప్పటికే ఒక రోడ్డు మంజూరైందని, త్వరలోనే పనులు పూర్తి చేస్తామని తెలిపారు. కాలువల నిర్మాణ పనులను కూడా వేగంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతిపక్ష నేతలు అనవసర విమర్శలు చేస్తున్నారని, ప్రజలే తమ ప్రభుత్వ పనితీరుకు సాక్ష్యమని ఎమ్మెల్యే గారు అన్నారు. గత ఐదేళ్లలో భయాందోళనల మధ్య జీవించిన ప్రజలకు ఇప్పుడు కూటమి ప్రభుత్వ పాలనపై నమ్మకం, విశ్వాసం ఏర్పడిందన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగత విభేదాలు ఉన్నా అంతిమంగా అందరూ తెలుగుదేశం పార్టీ కోసం కలిసి పనిచేయాలనే భావనతో ముందుకు సాగాలని సూచించారు.

# సైబర్ నేరాల నియంత్రణలో బ్యాంకుల పాత్ర అత్యంత కీలకం : జిల్లా ఎస్పీ డా. అజితా వేజెండ్ల




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా పోలీసు కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఈరోజు (31.07.2026) జిల్లా ఎస్పీ డా. అజితా వేజెండ్ల, ఐపిఎస్ అధ్యక్షతన జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల నోడల్ అధికారులు, బ్రాంచ్ మేనేజర్లతో సైబర్ నేరాల నివారణ, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ డా. అజితా వేజెండ్ల పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రస్తుతం సమాజంలో వేగంగా పెరుగుతున్న సైబర్ నేరాలు, వాటి కొత్త ఎత్తుగడలు, అలాగే మోసాలకు గురైన బాధితులకు త్వరితగతిన నిధులు తిరిగి అందించే అవకాశాలపై సమగ్రంగా వివరించారు. ఎస్పీ మాట్లాడుతూ డిజిటల్ అరెస్ట్, ఇన్వెస్ట్‌మెంట్ & ట్రేడింగ్ ఫ్రాడ్స్, క్రెడిట్/డెబిట్ కార్డ్ మోసాలు, ఆన్‌లైన్ లోన్ మోసాలు వంటి సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని తెలిపారు. ఈ నేరాల ద్వారా మోసపోయిన సొమ్ము చివరకు మ్యూల్ బ్యాంక్ ఖాతాల ద్వారా బదిలీ అవుతుండటంతో, వాటిని గుర్తించి అడ్డుకోవడంలో బ్యాంకుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మ్యూల్ అకౌంట్స్ గ్రీవెన్స్ రెడ్రెసల్ మాడ్యూల్ మరియు మనీ రికవరీ మాడ్యూల్ విధానాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సైబర్ మోసాలకు గురైన బాధితులు 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. ముఖ్యంగా "గోల్డెన్ అవర్" గా పరిగణించే తొలి 30 నిమిషాల్లో సంబంధిత బ్యాంక్ ఖాతాలను హోల్డ్ లేదా ఫ్రీజ్ చేయగలిగితే బాధితులకు నిధులు తిరిగి అందించే అవకాశం గణనీయంగా పెరుగుతుందని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి బ్యాంకు అధికారి అత్యవసర స్పందనతో వ్యవహరించాలని సూచించారు. అలాగే కొత్తగా ప్రారంభించే కరెంట్ అకౌంట్లలో కెవైసి ప్రక్రియను తప్పనిసరిగా కచ్చితంగా అమలు చేయాలని, అనుమానాస్పద లావాదేవీలను వెంటనే గుర్తించి పోలీసులకు సమాచారం అందించాలని, జిల్లా పోలీసు శాఖతో నిరంతర సమన్వయం కొనసాగించాలని సూచించారు. సైబర్ నేరాల దర్యాప్తులో అవసరమైన బ్యాంక్ స్టేట్‌మెంట్లు, కెవైసి వివరాలు, సిసిటివి ఫుటేజ్‌తో పాటు ఇతర సాంకేతిక సమాచారాన్ని ఎటువంటి జాప్యం లేకుండా అందించడం ద్వారా దర్యాప్తు వేగవంతమై నేరస్థులను త్వరగా గుర్తించే అవకాశం ఉంటుందని ఎస్పీ వివరించారు. ప్రతి బ్యాంకు శాఖలో సైబర్ భద్రతపై అవగాహన పోస్టర్లను ఏర్పాటు చేయాలని, ఖాతాదారులు OTP, PIN, CVV వంటి గోప్య సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోరాదని అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, గ్రామీణ ప్రాంత ప్రజలకు సైబర్ మోసాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ మేనేజర్ మనిశేఖర్ మాట్లాడుతూ, కొంతమంది విద్యార్థులు స్వల్ప ఆర్థిక ప్రయోజనాల కోసం తమ బ్యాంక్ ఖాతాలను ఇతరులకు వినియోగించేందుకు ఇస్తున్నారని, దీనివల్ల సైబర్ నేరాలకు పరోక్షంగా అవకాశం కలుగుతోందని పేర్కొన్నారు. ఈ అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల కష్టార్జితాన్ని కాపాడటం పోలీసు శాఖ, బ్యాంకులు, ప్రజలందరి ఉమ్మడి బాధ్యత అని ఎస్పీ గారు పేర్కొన్నారు. బ్యాంకుల సకాల స్పందన, పోలీసుల సమర్థవంతమైన దర్యాప్తు, ప్రజల అప్రమత్తతతోనే సైబర్ నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. జిల్లా స్థాయిలో పోలీసు–బ్యాంకుల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి, సైబర్ నేరాల నియంత్రణలో నెల్లూరు జిల్లాను ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా సైబర్ క్రైమ్ విభాగం పోలీస్ అధికారులు, వివిధ బ్యాంకుల నోడల్ అధికారులు, బ్రాంచ్ మేనేజర్లు మరియు ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆగస్టు 1న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ

## - ఓటర్ల అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక సమగ్ర సవరణ–2026 కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 1న ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు జిల్లా రెవిన్యూ అధికారి విజయకుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ముసాయిదా జాబితా ప్రచురణ ఏర్పాట్లను వివరించారు. జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన 2,460 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 16,84,176 మంది ఓటర్లు ముసాయిదా జాబితాలో ఉన్నారని తెలిపారు. ఇందులో పురుషులు 8,25,447 మంది, మహిళలు 8,58,567 మంది, ఇతరులు 162 మంది ఉన్నారని వెల్లడించారు. ఆగస్టు 1 నుంచి ఓటర్ల జాబితాపై ఫారం–6, 6ఏ, 7, 8 ద్వారా కొత్తగా పేరు నమోదు, మార్పులు, తొలగింపులు, చిరునామా సవరణలు, జూ×జ వివరాల సవరణ వంటి అభ్యర్థనలను స్వీకరిస్తామని తెలిపారు. దరఖాస్తులను సంబంధిత ERO/AERO కార్యాలయాల్లో లేదా https://voters.eci.gov.in వెబ్‌సైట్ ద్వారా సమర్పించవచ్చని పేర్కొన్నారు. ఓటరు జాబితాకు సంబంధించిన అభ్యంతరాలపై RP Act–1950 నిబంధనల ప్రకారం అప్పీల్ అవకాశం కూడా ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియను ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ వివరాలను సరి చూసుకొని అవసరమైన మార్పులు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ప్రతి రోజు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ ప్రజలకు ఉదయం 7 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నాం.రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ గార్ల ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది, కావున ప్రజలందరూ కూడా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుకుంటున్నాము. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. వివిధ సమస్యలతో వస్తున్న ప్రజా సమస్యల పరిష్కారం వేగవంతం చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాము. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.

ప్రజల సూచనలు, సలహాల మేరకే నెల్లూరు రూరల్ లో అభివృద్ధి పనులు సాగుతున్నాయి. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. ఇంత మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి మరియు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి మీ అందరి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జిలు జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ గ్రీవెన్స్ సెల్ ఇంచార్జ్ మంగళపూడి భాస్కర్ రెడ్డి, టీడీపీ నాయకులు ఓబుల్ రాజు, పావళ్ళ ప్రసాద్, చిట్టేటి సురేంద్ర, తదితరులు పాల్గొనారు.

# గొల్లపల్లిలో టీడీపీ డోర్ టు డోర్ కార్యక్రమం



**చేజర్ల, (రాజధాని వార్తలు):** ఆత్మకూరు నియోజకవర్గంలోని చేజర్ల మండలం గొల్లపల్లి గ్రామంలో బూత్ నంబర్ 255 పరిధిలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమశిల కాలువ 24ఎల్ అధ్యక్షుడు ఉడతా హారతయ్య డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. రాష్ట్ర దేవాదాయ, ధర్మా దాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాలతో, ఆత్మకూరు నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు, కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు సూచనల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించి మరింత మెరుగైన పాలన అందించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ ఏజెంట్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఎల్‌నినో పడగ.. ఆంధ్రప్రదేశ్‌కు అగ్నిపరీక్ష

పసిఫిక్ మహాసముద్ర ఉపరితలంలో సంభవించే వేడిగాలుల ప్రతికూల ప్రతిఫలనం-'ఎల్‌నినో'-వేల మైళ్ల దూరంలో ఉన్న భారతీయ రుతుపవనాలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతోంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌పై ఎల్‌నినో నీడ దట్టంగా అలుముకుంటోంది. నైరుతి రుతుపవనాలపై ఈ వాతావరణ హెచ్చుతగ్గులు చూపుతున్న ప్రతికూల ప్రభావం వల్ల రాష్ట్రవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొంటున్నాయి. వ్యవసాయంపై తీవ్రంగా ఆధారపడిన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు, లక్షలాది మంది రైతాంగానికి ఇది ఒక సంక్లిష్టమైన అగ్నిపరీక్షగా మారింది.

**వర్షాభావం - కరువు ముంగిట వ్యవసాయం**

రాష్ట్రంలోని తీరప్రాంతం (కోస్తాంధ్ర) మొదలుకొని రాయలసీమ లోపలి మండలాల వరకు లోటు వర్షపాతం నమోదవుతోంది. కృష్ణా, గోదావరి, పెన్నా నదీ పరివాహక ప్రాంతాల్లోని ప్రాజెక్టులలో నీటిమట్టాలు అడుగంటిపోతుండటం ఆందోళన కలిగిస్తోంది. వర్షాలు సమయానికి పడకపోవడంతో వరి, పత్తి, మిరప వంటి ప్రధాన ఖరీఫ్ పంటల నాట్లు వేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. బోరు బావులపై ఆధారపడి వ్యవసాయం చేసే రైతులు కూడా భూగర్భ జలాలు పాతాళానికి పడిపోవడంతో అనిశ్చితిలో పడుతున్నారు. మరోవైపు తాగునీటి ఎద్దడి, అడవుల్లో నీరు లేక వన్యప్రాణులు గ్రామాల్లోకి రావడం వంటి సమస్యలు అదనపు సవాళ్లను విసురుతున్నాయి.

**ప్రభుత్వ సన్నాహాలు - సకాలంలో కార్యాచరణ**

ఎల్‌నినో ప్రభావాన్ని, లోటు వర్షపాతాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఉన్నత స్థాయి సమీక్షలు నిర్వహించి ముందస్తు చర్యలకు ఉపక్రమించడం స్వాగతించదగిన పరిణామం. రాష్ట్రవ్యాప్తంగా 122 కి పైగా హై-రిస్క్ (కరువు ముప్పు ఉన్న) మండలాలను గుర్తించి, అక్కడి పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించడం, అత్యవసర విత్తన ప్రణాళికను సిద్ధం చేయడం, రైతుల్లో అవగాహన పెంచడం వంటి చర్యలను వేగవంతం చేయడం తక్షణ అవసరం.

**తక్షణమే చేపట్టాల్సిన వ్యూహాత్మక చర్యలు**

సూక్ష్మ సేద్యం ప్రోత్సాహం: తీవ్ర నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో బిందు, స్ప్రింక్లర్ సేద్య పరికరాలను అత్యంత సబ్సిడీపై రైతులకు త్వరితగతిన అందించాలి.

ఉపాధి హామీ పథకం పటిష్ఠం: గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు లేక వలసలు పెరిగే ప్రమాదం ఉన్నందున, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిదినాలను పెంచాలి.

పంటల బీమా - రుణ ఊరట: వాతావరణ ఆధారిత పంటల బీమా వర్తింపును రైతులకు సులభతరం చేయాలి. పంట నష్టం జరిగిన ప్రాంతాల్లో రుణాల రీషెడ్యూలింగ్ సకాలంలో చేపట్టాలి.

ప్రత్యామ్నాయ పంటలు: నీటి వినియోగం తక్కువగా ఉండే చిరుధాన్యాలు (మిల్లెట్స్), పప్పుధాన్యాల వైపు రైతులను మళ్లించేలా చర్యలు తీసుకోవాలి. వాతావరణ మార్పులు, ఎల్‌నినో వంటి సహజ పరిణామాలు మానవ నియంత్రణలో లేకపోయినా, ముందుచూపుతో కూడిన నిర్వహణ ద్వారా వాటి నష్ట తీవ్రతను గణనీయంగా తగ్గించవచ్చు. ఇది కేవలం వ్యవసాయ శాఖ బాధ్యత మాత్రమే కాక.. నీటిపారుదల, అటవీ, రెవెన్యూ శాఖల సమన్వయంతో సాగాల్సిన సుదీర్ఘ పోరాటం. ఎల్‌నినో సవాలును అవకాశంగా మలుచుకుని, శాశ్వత నీటి సంరక్షణ పద్ధతులు, దీర్ఘకాలిక కరువు నివారణ ప్రణాళికలను అమలు చేసినప్పుడే ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి భరోసా లభిస్తుంది.

## మరిడమ్మ దర్శనానికి భారీగా భక్తులు



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం గ్రామదేవత శ్రీ మరిడమ్మ అమ్మవారి ఆల యానికి భక్తులు భారీగా తరలి వచ్చారు. ఆషాడమాస పర్వదినాల సందర్భంగా మూడవ శుక్రవారం కావడంతో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి మహిళా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో ఏర్పాటుచేసిన క్యూ లైన్లన్నీ భక్తులతో నిండుకొని కిటకిటలాడాయి.

**కుంకుమ పూజలకు భారీగా హాజరు :**

అమ్మవారి జాతర మహోత్సవంలో భాగంగా ఆలయంలో నిర్వహించిన లక్ష కుంకుమార్చన పూజల్లో వందలాదిగా మహిళా భక్తులు విచ్చేసి పాల్గొన్నారు. వారిచే ఆలయ పండితులు కుంకుమార్చన పూజలను శాస్త్రక్తంగా జరిపించి అమ్మవారి వాయినాలను అందజేశారు. అలాగే భక్తులకు సజా వుగా అమ్మవారి దర్శనం జరిగే విధంగా ఆలయ కార్య నిర్వహణ అధికారిణి, దేవదాయ సహాయ కమిషనర్ కె విజయలక్ష్మి, ఆలయ సిబ్బంది, పలు శాఖల అధికారుల సహాయంతో సేవా కార్యక్ర మాలు చేపట్టారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ప్రత్యేక ప్రసాదాలను, మంచి నీరు, చిన్నపిల్లలకు పాలు, బిస్కెట్లు వంటి ఏర్పాటు చేశారు. కాగా భక్తులు ఆసక్తితో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు.

# గోదావరి వరదలపై జిల్లా యంత్రాంగం అప్రమత్తం

### - వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలి : కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం, (రాజధాని వార్తలు):** మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ వంటి ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గోదావరిలో వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోందని పరిస్థితిని ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అలాగే వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ నుంచి అందు తున్న సమాచారం మేరకు ధవళేశ్వరం బ్యారేజీ వద్ద పరిస్థితిని జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తోందన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ చాంబర్‌లో కలెక్టర్ మహేష్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ వై.ఖోమ్.నైడియా దేవితో కలిసి పాత్రికేయుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. ఈరోజు రాత్రి 9.00 నుంచి 10.00 గంటల మధ్య ధవళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని సుమారు 10 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 2వ తేదీ సాయంత్రం 7.00 నుంచి 8.00 గంటల మధ్య సుమారు 13 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తూ రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందన్నారు. జిల్లాలోని 19 మండలాల్లో ముఖ్యంగా సెంట్రల్ డెల్టా పరిధిలోని 16-17 మండలాలు వరద ప్రభావానికి గురయ్యే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మొదటి హెచ్చరిక సమయంలో పి.గన్నవరం మండలంలోని జి.పెద పూడి వద్ద గోదావరి పాయ నుండి పెదలంకకు వెళ్లి రహదారి రాకపోకలు నిలిచిపోయే అవకాశం ఉందన్నారు. రెండవ హెచ్చరిక నాటికి 6-7 మండలాల పరిధిలోని 32 లంక గ్రామాలు వరదకు ప్రభావితమయ్యే అవకాశముందని వివరించారు. వరద పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మోటరైజ్డ్ బోట్లు, లైఫ్ జాకెట్లు, ఈతగాళ్లను సిద్ధంగా ఉంచడంతో పాటు రెవెన్యూ, పోలీసు, వైద్య ఆరోగ్య, విద్య, ఆర్ అండ్ బి, విద్యుత్, తాగునీటి సరఫరా తదితర శాఖల అధికారులను అప్రమత్తం చేశామని పేర్కొన్నారు. పరిస్థితి తీవ్రత దృష్ట్యా రాబోయే 3-4 రోజుల పాటు జిల్లా అధికారుల, సిబ్బంది సెలవులను రద్దు చేసినట్లు తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని గర్భిణులు, వృద్ధులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామని, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా బియ్యం, నిత్యావసర సరుకులు, తాగునీటిని లంక గ్రామాలకు ముందుగానే పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పింఛన్ల పం పిణీకి కూడా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ప్రజలు రాబోయే మూడు-నాలుగు రోజుల పాటు గోదావరి నదిలోకి దిగకుండా ఉండాలని, ఎలాంటి సాహసాలకు పాల్పడవద్దని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. కోటిపల్లి, నరసాపురం, సోంపల్లి తదితర ప్రాంతాల్లో పడవ రవాణాను తాత్కాలికంగా నిలిపి వేసినందున ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని సూచించారు. అధికారులు అనుమతించిన ప్రదేశాల్లో మాత్రమే, లైఫ్ జాకెట్లు ధరించి సిబ్బంది పర్యవేక్షణలోనే నీటిని దాటాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో కలెక్టరే ట్‌లో ఏర్పాటు చేసిన జిల్లా కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని, సమాచారం అందిన వెంటనే సహాయక బృందాలు స్పందించి అవసరమైన చర్యలు చేపడతాయని జిల్లా కలెక్టర్ మకుమార్ తెలిపారు. ఈ సమావేశంలో సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి సిహెచ్ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యానం గోదావరి తీర రక్షణకు కీలక అడుగు

### - ఫ్లడ్‌వాల్ నిర్మాణంపై కేంద్ర జల కమిషన్‌తో మంత్రి మల్లాడి సమీక్ష





**యానం, (రాజధాని వార్తలు):** యానం గోదావరి తీర ప్రాంతాన్ని వరదలు, నదీ కోత నుంచి శాశ్వతంగా రక్షించేందుకు చేపట్టనున్న ఫ్లడ్‌వాల్ నిర్మాణ ప్రణాళికపై కేంద్ర జల వనరుల శాఖ పరిధిలోని సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) అధికారులు యానంలో విస్తృతంగా పర్యటించారు. రాజమహేంద్రవరం ప్రాంతీయ కార్యాలయం నుంచి వచ్చిన డిప్యూటీ డైరెక్టర్, అసిస్టెంట్ డైరెక్టర్ స్థాయి అధికారులు ఫ్లడ్‌వాల్ ప్రతిపాదిత ప్రాంతాలు, ఐలాండ్ నంబర్-3తో పాటు పలు ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం పుదుచ్చేరి సీనియర్ మంత్రి మల్లాడి కృష్ణారావుతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఫ్లడ్‌వాల్ నిర్మాణం, గోదావరి తీర రక్షణ చర్యలు, ఐలాండ్ నంబర్-3 పరిరక్షణకు సంబంధించిన అంశాలపై సమగ్రంగా చర్చించారు. మంత్రి మల్లాడి కృష్ణారావు మాట్లాడుతూ యానం మొత్తం గోదావరి తీరాన్ని రక్షించేలా ఫ్లడ్‌వాల్ నిర్మాణాన్ని ఆరు రీచ్‌లుగా విభజించి ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. బాలయోగి వారధి నుంచి టైడల్ లాక్ వరకు ఫ్లడ్‌వాల్ నిర్మాణం చేపట్టి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా టౌన్ ప్లానింగ్ అనుమతులు, గృహ నిర్మాణాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు ఈ ప్రాజెక్టు శాశ్వత పరిష్కారం చూపుతుందన్నారు. పాత వంతెన నుంచి సీతంపేట వరకు గోదావరి ఒడ్డున ఉన్న ఇళ్లకు రక్షణ కల్పించేలా ప్రొటెక్షన్ వాల్ నిర్మించనున్నట్లు తెలిపారు. అలాగే టైడల్ లాక్ నుంచి ఫరంపేట సొసైటీ భూముల వరకు, సుభద్ర నగర్, అబ్దుల్ కలాం నగర్, రాధా కృష్ణ నగర్, అయ్యన్న నగర్, ఫరంపేట ప్రాంతాల్లో గోదావరి కోతను అరికట్టేందుకు రక్షణ గోడ నిర్మాణం చేపడతామని చెప్పారు. దొమ్మేటిపేట నుంచి దరియాలతిప్ప వరకు కూడా ఫ్లడ్‌వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. మొత్తం ఆరు రీచ్‌లలో ఫ్లడ్‌వాల్ నిర్మాణం పూర్తిచేసి యానాన్ని గోదావరి కోత నుంచి శాశ్వతంగా రక్షిం చడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఇటీవల ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి ఈ అంశంపై చర్చించగా, దాని ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం సాంకేతిక కమిటీని యానానికి పంపిందని తెలిపారు. కమిటీ కోరిన అన్ని సాంకేతిక వివరాలు, మ్యాపులు, నివేదికలను సోమవారం నాటికి అంద జేస్తామని వెల్లడించారు. ఐలాండ్ నంబర్-3లోని ఎస్సీ సొసైటీ భూములు గోదావరిలో కోతకు గురి కాకుండా చేపట్టాల్సిన రక్షణ చర్యలపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. గోదావరిలో స్టోన్ పిచింగ్ చేపట్టాలని సాంకేతిక బృందం సూచించగా, మంత్రి మల్లాడి కృష్ణారావు ఆధునిక షీట్ పైల్ సాంకేతికతను వినియోగించాలని ప్రతిపాదించారు. రాళ్లతో నిర్మాణం చేపడితే మత్స్యకారుల వలలు దెబ్బతినడంతో పాటు నావిగేషన్‌కు కూడా ఇబ్బం దులు తలెత్తే అవకాశం ఉందని వివరించారు. నవయుగ బ్రిడ్జి సమీపంలో అమలు చేసిన విధానాన్ని ఆదర్శంగా తీసుకుని ఆధునిక షీట్ పైల్ సాంకేతికతతో పనులు చేపట్టాలని సూచించారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం తరపున కూడా ప్రత్యేక లేఖ పంపించనున్నట్లు మంత్రి తెలిపారు. కమిటీ కోరిన అన్ని పత్రాలను సోమవారం సాయంత్రంలోగా సమర్పించి ప్రాజెక్టు ఆమోద ప్రక్రియను వేగవంతం చేయనున్నట్లు పేర్కొన్నారు.

# దస్తావేజు లేఖరుల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలి : జగ్గిరెడ్డి

**అమలాపురం, (రాజధాని వార్తలు):** దస్తావేజు లేఖరుల న్యాయమైన డిమాండ్లను కూటమి ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘాల సమ్మె పిలుపుకు మద్దతుగా అమలాపురం రూరల్ మండల రెవెన్యూ కార్యాలయం వద్ద కొనసాగుతున్న 12వ రోజు దస్తావేజు లేఖరుల నిరసన శిబిరం వద్దకు చేరుకొని మద్దతు తెలిపారు. దస్తావేజు లేఖరులుగా ఎన్నో ఏళ్లుగా జీవనం సాగిస్తున్నారని ప్రభుత్వం లేఖరుల జీవనోపాధిని దెబ్బతీయ వద్దని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమలాపురం మాజీ ఎంపీ చింతా అనురాధ, మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్, అసెంబ్లీ కో-ఆర్డినేటర్లు గన్నవరపు శ్రీనివాసరావు, పాముల రాజేశ్వరి,



పినిపే శ్రీకాంత్, పితాని బాలకృష్ణ, కటకంశెట్టి ఆదిత్య, వంటెద్దు వెంకన్నాయుడు, కుడుపూడి బాబు, తోరం గౌతమ్, పందిరి శ్రీహరి, కొనుకు గౌతమి, రాపాక విజయలక్ష్మీ, నక్క చంద్ర శేఖర్, సత్యం కాపు, అంబికా శ్రీను, సాక ప్రసన్న కుమార్, ప్రజా ప్రతినిధులు, వైయస్ఆర్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాలుడి వైద్యానికి వైఆర్ఎల్ విద్యార్థుల సహాయం



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** కాకినాడ నగరం ఇంద్రపాలెంలో నివసిస్తున్న దుర్గా ఈశ్వర్ కోసూరు, హెమిమా దంపతుల కుమారుడు మోసస్ రాయల్ కోసూరు మూడున్నర సంవత్సరాల బాలుడు స్మాల్ ఎస్ ఎం ఏ టైప్-2 అనే వ్యాధితో బాధపడుతుండగా అతని వైద్య ఖర్చులకుగానూ సామర్లకోట వై ఆర్ ఎల్ కళాశాల విద్యార్థులు ఆర్థిక సహాయం అందించారు. బాలుడు ఆ వ్యాధి నుండి కోలుకోవడానికి "జెన్ థెరపీ" ఇంజక్షను చేయవలసిన అవసరం ఉందని ఆ ఇంజక్షన్ ధర రూ. 1 కోటి యాభై లక్షల రుపాయలు అవుతున్నందున వైఆర్ఎల్ విద్యాసంస్థల విద్యార్థులువారి విరాళంగా రూ. 26,280 నగదు రుపాంలో సేకరించి ఆ బాలుడు తల్లిదండ్రులకు శుక్రవారం అందజేశారు. ఈ వ్యాధి నుండి అ బాలుడు త్వరగా కోలుకొవాలని విద్యార్థులు, కళాశాల యజమాన్యం, సిబ్బంది ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# విద్యుత్ షాక్ తగిలి యువకుడు దుర్మరణం



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మండలం ఉండూరు గ్రామంలో గృహ నిర్మాణ పనులు చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి లావుల నూకరాజు (24) అనే యువకుడు శుక్ర వారం మృతి చెందాడు. పొట్ట కూటి కోసం తాపీ పనికి వెళ్తే, ఈ పరిస్థితి ఏర్పడిందని నూకరాజు తల్లిదండ్రులు వాపోతున్నారు. ఉండూరులో ప్రమాదం జరిగిన వెంటనే బాధిత యువకుడిని సామర్లకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కానీ అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మార్చురీకి తరలించారు. సామర్లకోట ఎస్ఐ రాజా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆసుపత్రి వద్ద బాధితులు తల్లిదండ్రులు, బంధువులు బోరున విలపిస్తున్న తీరు పలువురిని కలచి వేసింది.

# ప్రమాదరహిత డిపోగా అమలాపురం డిపోను తీర్చిదిద్దాలి




**అమలాపురం, (రాజధాని వార్తలు):** ప్రమాదాల నివారణకు ప్రతి ఉద్యోగి ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ సేఫ్టీ డ్రైవింగ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని ఏపీఎస్ఆర్టీసీ జోన్-2 (విజయవాడ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయ రత్నం సూచించారు. ప్రమాద రహిత వారోత్సవాల సందర్భంగా గురు, శుక్రవారాల్లో ఆయన అమలాపురం డిపోను సందర్శించారు. రహదారి భద్రతపై అవగాహన పెంచుకుని ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా అమలాపురం డిపోను ప్రమాదరహిత డిపోగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. కార్గో సేవలు, బస్‌స్టేషన్ పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, మరుగు దొడ్ల నిర్వహణను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం గ్యారేజ్‌లోని వివిధ విభాగాలను తనిఖీ చేసి వాహనాల నిర్వహణ, భద్రతా ప్రమాణాలపై మార్గదర్శకాలిచ్చారు. డ్రైవర్లు, మెకానికల్ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ప్రమాదాలను జీరో స్థాయికి తీసుకురావాలంటే ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అన్నారు. సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం ద్వారా ప్రయాణికులకు మరింత నాణ్యమైన సేవలు అందించవచ్చని తెలిపారు. అనంతరం పదవీ విరమణ పొందుతున్న ముగ్గురు ఉద్యోగులను సత్కరించి, సంస్థకు వారు అందించిన సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం జిల్లా ప్రజా రవాణా అధికారి సత్యనారాయణ, డిప్యూటీ సీఎంఈ (రాజమండ్రి) రవి శంకర్, డిపో మేనేజర్ శర్మ, ఉద్యోగ సంఘాల నాయకులు, గ్యారేజ్, ట్రాఫిక్ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# కడుపుబ్బా నవ్వించిన నరేషన్.. 'క్రేజీ కళ్యాణం' టీజర్ లాంచ్‌లో అనుపమ




'క్రేజీ కళ్యాణం' టీజర్ లాంచ్ ఈవెంట్ పాజిటివ్ వైబ్స్‌తో సాగింది. ఈ సినిమాలో లీడ్ రోల్ చేసిన అనుపమ పరమేశ్వరన్ తన స్పీచ్‌తో అందరినీ ఆకట్టుకున్నారు. ఎలాంటి ప్రిపరేషన్ లేకుండా మైక్ తీసుకున్న ఆమె, ఈ సినిమా జర్నీ గురించి, కోస్టార్స్ తో తన అనుభవాల గురించి చాలా ఓపెన్‌గా మాట్లాడారు. మొదటగా డైరెక్టర్ బద్రప్ప గాజుల గురించి ఆమె చెప్పిన విషయాలు ఆసక్తికరంగా ఉన్నాయి. నరేషన్ వినడానికి ముందు ఒక కొత్త డైరెక్టర్ అంటే చాలా ఎక్స్పెక్టేషన్స్‌తో వెళ్లిన అనుపమకు, బద్రప్ప ఇన్నోసెన్స్ చాలా ఆశ్చర్యాన్ని కలిగించిందట. ఏకంగా రెండున్నర గంటల పాటు ఆయన ఇచ్చిన నరేషన్‌లో కడుపుబ్బా నవ్వించే సీన్స్‌తో పాటు ఎమోషనల్ సీన్స్ కూడా ఉండటంతో, కథ పూర్తవగానే వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశానని అనుపమ తెలిపారు. తనకంటూ ఒక ఈగో లేకుండా, ఎవరైనా సజెషన్స్ ఇస్తే లాజికల్ గా ఆలోచించి యాక్సెప్ట్ చేసే మనస్తత్వం బద్రప్పది అని ఆమె కితాబిచ్చారు. అలాగే ఈ సినిమాలో కీలక పాత్రలో నటిస్తున్న అఖిల్ రాజ్ గురించి ప్రస్తావిస్తూ, "అఖిల్ చాలా నాచురల్‌గా నటించాడు. ఈ సినిమా తర్వాత అతనికి మంచి ఫ్యూచర్ ఉంటుంది.

నేను తన ఫస్ట్ సినిమా చూడలేదు కానీ కచ్చితంగా చూస్తాను" అని అఖిల్ పై ప్రశంసలు కురిపించారు అనుపమ. ఇక సినిమాలో తరుణ్ భాస్కర్ క్యారెక్టర్ గురించి చెప్పిన ఒక పాయింట్ అందరినీ నవ్వించింది. "సినిమాలో తరుణ్ క్యారెక్టర్ నరేషన్ విన్నప్పటి నుంచి నాకే ఆ క్యారెక్టర్ ఇస్తే బాగుంటుందేమో అని డైరెక్టర్‌తో అన్నాను. ఆ పాత్ర అంత క్రేజీగా ఉంటుంది అని అనుపమ సరదాగా చెప్పుకొచ్చారు. ఇక టీజర్ లాంచ్‌లో అనుపమ స్పీచ్ ఈ సినిమాపై ఉన్న పాజిటివ్ వైబ్‌ని మరింత పెంచింది. తన టీమ్ అంతా ఎంత ఫ్రెండ్లీగా కలిసి పని చేశారో ఆమె మాటల్లో అర్థమైంది. 'క్రేజీ కళ్యాణం' ఒక బ్యూటిఫుల్, క్యూట్ అండ్ హిలేరియస్ ఎంటర్టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోందని ఆమె నమ్మకం వ్యక్తం చేశారు.

# 'రామాయణం'లో సీత పాత్రకు సాయిపల్లవి ఎంపిక సరైనదే.. ఈ నటి దానికి ప్రూఫ్!



దాదాపు 4000 కోట్ల బడ్జెట్‌తో రూపొందుతున్న రెండు భాగాల 'రామాయణం'లో సీత పాత్ర కోసం జరిగిన ఆడిషన్స్‌లో తాను సెలెక్ట్ కాలేదని నటి శ్రీనిధి శెట్టి స్వయంగా అంగీకరించారు. ఇది ఈ యువనటి పరిణతికి, నిజాయితీకి అద్దం పడుతోంది. రామాయణం ఆఫర్ వచ్చినా కాదనుకున్నానని ప్రచారం సాగుతోంది.. కానీ అంత మంచి ఆఫర్ ఎవరైనా వదులుకుంటారా? జరుగుతున్న ప్రచారంలో నిజం లేదు.. నేను ఎంపిక కాలేదు అని శ్రీనిధి కుండబద్దలు కొట్టారు. కేజీఎఫ్ వంటి భారీ హిట్ సాధించిన నటి అయ్యుండీ.. ఇలాంటి విషయాన్ని నిజాయితీగా అంగీకరించడం సినీ వర్గాల్లో ప్రశంసలు అందుకుంటోంది. శ్రీనిధి శెట్టిలాంటి అందాల పోటీల రాణిని కూడా ఆడిషన్స్‌లో పక్కనబెట్టిన తర్వాతే నిర్మాత నమిత్ మల్హోత్రా, దర్శకుడు నితీష్ తివారీ – యశ్ బృందం సాయిపల్లవిని సీత పాత్ర కోసం ఫైనల్ చేశారు. పురాణేతిహాసాల్లోని ఒక పవిత్రమైన పాత్రకు ఎంపిక చేయడం వెనుక చిత్రబృందం ఎంతటి కఠినమైన వడపోత (స్క్రుటినీ) నిర్వహించిందో ఈ సంఘటన నిరూపిస్తోంది. ఒక నటికి కేవలం బాహ్య సౌందర్యం ఉంటే సరిపోదని.. అభినయం, వాచకం, ముఖకవళికలు వంటి అంశాల్లో ప్రావీణ్యం ఉన్నప్పుడే ఇలాంటి పాత్రలకు ఎంపిక చేస్తారని దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు. అయితే సాయిపల్లవి ఎంపికపై సోషల్ మీడియాలో నెటిజన్ల మధ్య భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు నెటిజన్లు సాయిపల్లవి సీత పాత్రకు సెట్ కాదని వాదిస్తున్నారు. రామాయణ కావ్యంలో సీతాదేవి రూపాన్ని కవులు ఎంతో విలక్షణంగా, దివ్యంగా వర్ణించారని.. ఆ లక్షణాలు సాయిపల్లవిలో లేవంటూ కొందరు కామెంట్లు చేస్తున్నారు.

ఒక నటిగా ఆమె ప్రతిభపై గౌరవం ఉన్నా.. పౌరాణిక పాత్రల ఆహార్యం విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతుండటం గమనార్హం. మరో వైపు చిత్రబృందం ఆలోచన మాత్రం వేరేలా ఉంది. వందలాది మందిని ఆడిషన్స్ చేసి.. అనేక కోణాల్లో పరిశీలించిన తర్వాతే తమకు కావలసిన భావోద్వేగాలు, సహజమైన నటనను పండించగల సామర్థ్యం సాయిపల్లవిలోనే ఉందని భావించి ఎంపిక చేసుకున్నారు. కేవలం మేకప్, ఆభరణాల కంటే సీతాదేవి పాత్రకు అవసరమైన నిష్కల్మషమైన అభినయం, పవిత్రమైన భావాలను తెరపై పండించడంలో సాయిపల్లవి సరైన ఎంపిక అని మేకర్స్ నమ్ముతున్నారు. ఏది ఏమైనా రామాయణంలో ఛాన్స్ మిస్ అయినా శ్రీనిధి శెట్టి తన కెరీర్‌లో వరుస ఆఫర్లతో బిజీగా ముందుకుసాగుతున్నారు. కేజీఎఫ్ సిరీస్‌తో పాన్-ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ ప్రస్తుతం విక్టరీ వెంకటేష్ హీరోగా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆదర్శ కుటుంబం చిత్రంలో ఒక కథానాయికగా నటిస్తున్నారు.

# వైద్య పరిభాషలో... రష్మికకి ఏమైంది?



స్టార్ హీరోయిన్ రష్మిక మందన్నకు గాయం అయిందనే విషయం తెల్సిందే. షూటింగ్ సమయంలో రష్మికకి గాయం అయిందనే వార్తలు వస్తున్నాయి. అయితే ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి హెల్త్ అప్‌డేట్‌ను ఇవ్వలేదు. ప్రస్తుతం రష్మిక గాయం నుంచి కోలుకుంటుందనే వార్తలు వినిపిస్తున్నాయి. వైద్యుల పర్యవేక్షణలో, ఫ్యామిలీ మెంబర్స్ ఆధ్వర్యంలో రష్మికకి చికిత్స జరుగుతుంది. ఇంతకు రష్మికకు ఏం జరిగింది, అసలు ఆమె ఆసుపత్రిలో పడటానికి కారణం ఏంటని సోషల్ మీడియాలో ఆమె అభిమానులు తెగ వెతికేస్తున్నారు. ఇండస్ట్రీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం రష్మిక హిప్ ఏరియాలోని టెండన్ డిటాచ్‌మెంట్ వల్ల తీవ్రమైన నొప్పిని అనుభవిస్తుందని, అంతే కాకుండా ఆమె తన కాలును కదపలేక పోతుందనే వార్తలు ప్రముఖంగా వస్తున్నాయి. దాంతో టెండన్ డిటాచ్‌మెంట్ అంటే ఏంటా అని అంతా ఇంటర్నెట్‌లో సెర్చ్ చేస్తున్నారు. మన శరీరంలో ఎముక తో కండరాన్ని గట్టిగా పట్టి ఉంచే పీచు వంటి ఒక పదార్థంను టెండన్ అంటారు. ఆ టెండన్ ద్వారా ఎముకలు, కండరాల మధ్య కమ్యూనికేషన్ ఉంటుంది. బరువు ఎత్తాలన్నా, కండరాలు కదలాలి అన్నా, అడుగు తీసి అడుగు పెట్టాలన్నా కచ్చితంగా టెండన్ హెల్ప్ అవసరం అవుతుంది. అలాంటి టెండన్ రష్మిక షూటింగ్‌లో పాల్గొన్న సమయంలో అధిక ఒత్తిడి కారణంగా డిటాచ్‌మెంట్ అయిందని వైద్యులు చెబుతున్నారు. టెండన్ డిటాచ్‌మెంట్ అంటే.. టెండాన్లు చాలా బలంగా కండరాలు, ఎముకలు పట్టి ఉంటాయి. కానీ అధిక ఒత్తిడి లేదా మరేదైన కారణం వల్ల ఎముక నుంచి టెండన్ పూర్తిగా ఊడి పోవడంను వైద్య పరిభాషలో టెండన్ డిటాచ్‌మెంట్ అంటారు. ఎముక నుంచి టెండన్ విడిపోయిన సమయంలో ఎముకకి సంబంధించిన చిన్న ముక్క సైతం విరగడంను అవల్షన్ టియర్ అంటారు. టెండన్‌తో పాటు ఎముక సైతం చిన్న ఫ్రాక్చర్ కావడం వల్ల ఊడి పోయిందని వైద్యులు చెబుతున్నారు. టెండన్ డిటాచ్‌మెంట్ వల్ల కండరానికి, ఎముకకి మధ్య ఉండే కనెక్షన్ కట్ అవుతుంది. దాంతో మెదడు కండరాన్ని కదిలించమని సిగ్నల్ ఇచ్చినా అది ఎముకతో కనెక్ట్ లేకపోవడం వల్ల కాలు కదపలేని పరిస్థితి ఉంటుంది. అంతే కాకుండా భరించలేనంత నొప్పి కూడా ఉంటుందని ఇంటర్నెట్‌లో చూపిస్తుంది. తీవ్రమైన నొప్పి, వాపుతో పాటు, కాళ్లు కదపలేని పరిస్థితిలో రష్మిక ఉండి ఉంటుందని అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే టెండన్ డిటాచ్‌మెంట్ అనేది పెద్ద సమస్య కాదు అనేది కొందరు అంటున్నారు. దానికి వైద్యం ఉన్న కారణంగా ఆందోళన అక్కర్లేదని, సరిగ్గా ఆరు వారాల బెడ్ రెస్ట్‌తో టెండన్ పూర్తిగా సెట్ అవుతుందని, ఇంతకు ముందు మాదిరిగా అన్ని పనులు చేసుకునే అవకాశం ఉంటుందని కొందరు రష్మిక అభిమానులకు సోషల్ మీడియా ద్వారా ధైర్యం చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. మొత్తానికి రష్మిక మందన్న టెండన్ డిటాచ్‌మెంట్ వల్ల కనీసం రెండు నుంచి మూడు నెలల పాటు షూటింగ్స్‌కు దూరంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. దాంతో ఆమె ఈ లోపు పూర్తి చేయాల్సిన సినిమాల పరిస్థితి ఏంటనే ప్రశ్న వినిపిస్తుంది.

విజయ్ దేవరకొండతో కలిసి ఆమె రణబాలి సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. ఆ సినిమా విడుదలకు రెడీ అవుతోంది. ఈ సమయంలో రష్మిక ప్రమాదం కారణంగా ఆ సినిమా వాయిదా పడే అవకాశాలు ఉన్నాయి. ఇక మైసా సినిమా విషయంలోనూ అదే జరగడం ఖాయం అని ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు. రష్మిక మందన్న ప్రమాదం, గాయం విషయం తెలిసిన వెంటనే విజయ్ దేవరకొండ హుటాహుటిన హైదరాబాద్ చేరుకున్నాడు.

# ట్రెడిషనల్ లుక్‌లో అదరగొట్టిన ఈషా రెబ్బా.. రాయల్ పిక్స్ వైరల్!



టాలీవుడ్ బ్యూటీ ఈషా రెబ్బా తన సరికొత్త ట్రెడిషనల్ ఫొటోషూట్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. పసిడి కాంతుల శారీ-లెహంగా డ్రెస్‌లో రాజసం ఉట్టిపడేలా కనిపిస్తూ అభిమానుల మనసులను దోచుకుంటోంది. సాంప్రదాయ దుస్తుల్లో ఆధునిక సొబగులు అద్ది, రాయల్ గ్లామర్‌తో మెరిసిపోతున్న ఈషా రెబ్బా లేటెస్ట్ ఫొటోషూట్ వివరాలు, ఆమె కెరీర్ విశేషాలు మీకోసం. ఈషా రెబ్బా తన లేటెస్ట్ ఫొటోషూట్‌లో గోల్డెన్ కలర్ హ్యాండ్‌వోవెన్ శారీ-లెహంగా కాంబినేషన్‌లో మెరిసిపోయింది. 'లేబుల్ దివ్య సమల్' డిజైన్ చేసిన ఈ రాయల్ ఔట్‌ఫిట్‌పై నాజూకైన ఎంబ్రాయిడరీ వర్క్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇక పాతకాలపు ఇటుకల గోడల బ్యాక్‌డ్రాప్‌లో ఈషా ఇచ్చిన రాయల్ పోజులు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ సాంప్రదాయ దుస్తులకు తగ్గట్టుగా ఈషా ధరించిన నగలు ఆమె అందాన్ని మరింత పెంచాయి. 'బికాజ్ ఇట్స్ సిల్వర్' బ్రాండ్‌కు చెందిన కుందన్ చౌకర్, పచ్చల మెరుపులతో ఉన్న భారీ నెక్లెస్, మ్యాచింగ్ ఝుంకాలు, వడ్డాణం మరియు టెంపుల్ డిజైన్ గాజులు ఆమెకు పరిపూర్ణమైన పండుగ కలకళను ఇచ్చాయి. ప్రముఖ స్టైలిస్ట్ మనోజ్ఞ గొల్లాపూడి ఈ ఫొటోషూట్ కోసం ఈషాను ఎంతో ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. ఇక చీరకు మ్యాచ్ అయ్యేలా ధరించిన నడుము వడ్డాణం ప్రస్తుతం ఫెస్టివ్ సీజన్‌లో బాగా పాపులర్ అయిన ట్రెండ్ కావడం గమనార్హం. క్లాసిక్ మేకప్, సింపుల్ హెయిర్‌స్టైల్‌తో ఈషా లుక్ మరింత హైలైట్ అయింది. కేవలం ఫ్యాషన్ పోర్ట్రెయిట్స్‌తోనే కాకుండా నటిగా కూడా ఈషా తన వైవిధ్యమైన పాత్రలతో ఆకట్టుకుంటోంది. ఇక ఈ ఏడాది తరుణ్ భాస్కర్‌తో కలసి నటించిన 'ఓం శాంతి శాంతి శాంతిః' కామెడీ డ్రామాలో ఆమె నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. అంతకుముందు 'మామా మశ్చీంద్ర', ద్విభాషా చిత్రం 'ఒట్టు'లోనూ బలమైన పాత్రలతో మెప్పించింది. విలక్షణమైన పాత్రలను ఎంచుకుంటూ టాలెంట్ ఉన్న నటిగా గుర్తింపు తెచ్చుకున్న ఈషా రెబ్బా, గ్లామర్ పరంగానూ తగ్గేదేలే అంటోంది. తాజాగా షేర్ చేసిన ఈ రాయల్ ట్రెడిషనల్ పిక్స్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతుండటంతో అభిమానులు, నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

# భోగాపురం ఎయిర్పోర్ట్‌కి శంకుస్థాపన చేసింది మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగనే

## - వైకాపా జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు





**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉత్త రాంధ్ర అభివృద్ధికి స్వర్గీయ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి బాటలు వేశారని వై ఎస్ ఆర్ సి పి జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) శుక్రవారం అన్నారు. అదేవిధంగా ఉత్తరాంధ్ర ప్రజలపై ఉన్న అభిమానంతో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి 2023 మే 3వ తేదీన శంకుస్థాపన చేసి భోగాపురం ఎయిర్ పోర్ట్‌కి నాంది పలికారని వైకాపా జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు గుర్తు చేశారు. అదేవిధంగా మత్స్య కారుల కష్టాలను తొలగించడానికి మూలపేట ఎయిర్ పోర్ట్ కి శ్రీకారం పుట్టింది కూడా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని మజ్జి శ్రీనివాస్ రావు అన్నారు. ఉత్తరాంధ్ర వెనుకబడిన ప్రాంతం అని ఆ ప్రాంతం ఆర్థిక పరిపుష్టి సాధించాలని ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పరితపించే వారిని జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు అన్నారు ఆగస్టు ఒకటవ తేదీన దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ఎయిర్పోర్ట్ ప్రారంభించబడడం ఎంతో ఆనందకరమైన విషయం అని అదే విధంగా విమానా శ్రయాన్ని నిర్మించిన జిఎంఆర్ సంస్థ అధినేత గ్రంధి మల్లికార్జున రావుకు మజ్జి శ్రీనివాసరావు ధన్యవాదములు తెలియజేశారు. అనుకున్న సమయానికే ఎయిర్ పోర్ట్ జీఎంఆర్ సంస్థ పూర్తి చేయడం ఈ ప్రాంత వాసులకు గర్వకారణం అని జిల్లా అధ్యక్షులు అన్నారు ప్రత్యేకించి ఏర్పోర్ట్ నిర్మాణానికి కోట్ల ఖరీదు చేసే భూములు త్యాగం చేసిన రైతులకు జిల్లా పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు ధన్యవాదములు తెలియజేశారు. ఎయిర్పోర్ట్ నిర్మా ణానికి భూములు ఇచ్చిన 404 కుటుంబాలకు పునరావాసం కల్పించడం ఘనత అప్పటి వైసిపి ప్రభుత్వాన్ని దేనిని ఆయన అన్నారు జిఎంఆర్ సంస్థతో ఎంఓయు చేసింది నాటి జగన్ ప్రభుత్వమేనని చేయని పని చేశామంటూ చెప్పుకోవడం చంద్రబా బుకు కూటమి ప్రభుత్వానికి చెల్లిందని జిల్లా అధ్యక్షులు తూర్పా రబట్టారు. మౌళిక సదుపాయాలకు రూ.135 కోట్లు రిలీజ్ చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్‌దేనిని ఆయన అన్నారు. విమానాశ్రయం చుట్టూ 14 కిలోమీటర్లు మేర కాంపౌండ్ వాల్ నిర్మాణం, కాలువలు, విద్యుత్ దీపాలు వంటి మౌలిక వస్తువులను ఏర్పాటు చేసాం అని చిన్న శ్రీను అన్నారు. జూన్ 12 2020న ఏపీ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ జి ఎం ఆర్ సంస్థ ఎయిర్ పోర్ట్ కి ఎంఓయు చేసుకుంది అని మజ్జి శ్రీనివాసరావు అన్నారు.కాంపౌండ్ వాల్ నిర్మాణం తర్వాతే మే 3, 2023 న ఎయిర్పోర్ట్‌కు వైఎస్ జగన్ శంకుస్థాపన చేశారు అని చిన్న శ్రీను అన్నారు. కానీ, నాడు 2019 ఫిబ్రవరిలో టీడీపీ ప్రభుత్వం చేసిన శంకుస్థాపన విషయం పీఎంవోకు పంపిన అధికారిక నోట్‌లో ఎందుకు లేదు అని చిన్న శ్రీను ప్రశ్నించారు. అంటే నాడు టీడీపీ శంకుస్థాపన ఎన్నికల ముందు ప్రజలను తప్పుదోవ పట్టించడానికే..రెండేళ్లలో ఒకటి - అర తప్ప రైతులకు కూటమి ప్రభుత్వం భూపరిహారం ఇచ్చిన దాఖలాలు లేవని, రూ. 890 కోట్లు భూ సేకరణ కోసం ఖర్చు చేసినట్టు పిఎంఓకి ఇచ్చిన అధికారిక నోట్‌లో ఎలా పేర్కొన్నారు అని చిన్న శ్రీను గాటుగా ప్రశ్నించారు. అప్పట్లో రైతులకు పరిహారం చెల్లించి కోర్టు కేసుల అడ్డంకులను ప్రభుత్వం తొలగించిందని ఏ ఒక్క రైతు నుంచి నిర్మాణ పనులకు ఆటంకము, వ్యతిరేకత ఎదురు కాలేదని చిన్న శ్రీను అన్నారు. కానీ నేటికీ పెండింగ్లో ఉన్న కొద్దిపాటి పరిహా రాన్ని కూడా ఈ ప్రభుత్వం చెల్లించలేదని చిన్న శ్రీను గుర్తు చేశారు. పరిహారం అడిగిన రైతును జేసీబీ బకెట్ తో పక్కన పడేసారు అని చిన్న శ్రీను వాపోయారు. కూటమి ప్రభుత్వానికి ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో కాంట్రిబ్యూషన్ ఏముంది..? అని ఆయన ప్రశ్నించారు. కేంద్ర పౌర విమానయాన శాఖ ఎవియేషన్ మంత్రిగా రామ్మోహన్ నాయుడు విమానాలు దిగేందుకు అనుమ తులు తెచ్చారు తప్పితే సౌకర్యాలు కల్పనలో కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఎక్కడ అని చిన్న శ్రీను ప్రశ్నించారు. ఎయిర్ పోర్ట్ క్రెడిట్ చోరీ, చేసి వైఎస్ జగన్ ట్విట్ పై మంత్రులు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని వైకాపా జిల్లా అధ్యక్షులు చిన్న శ్రీను అన్నారు. ఎయిర్పోర్ట్ పూర్తిస్థాయిలో మించిన ఘనత నాటి వైసీపీ ప్రభుత్వానిదే అని 2026 జూన్ చివరికి భోగాపురం ఎయిర్పోర్ట్ కమర్షియల్ ఆపరేషన్స్ ప్రారంభమవుతాయని ఆనాడే వైయస్. జగన్ చెప్పారు అని చిన్న శ్రీను అన్నారు. ఎయిర్పోర్ట్‌కు కావలసిన భూమి సేకరణ అంతా వైయస్. జగన్ ప్రభుత్వంలోనే పూర్తయింది. కేంద్ర ప్రభుత్వ డిపార్ట్మెంట్ల నుంచి రావాల్సిన ఎన్ఓసిలన్నీ వైయస్. జగన్ హయాంలోనే వచ్చాయి అని చిన్న శ్రీను అన్నారు

కన్స్ట్రక్షన్ అగ్రిమెంట్ పూర్తి చేసి నిధులు కేటా యించిన తర్వాతే వైయస్.జగన్ శంకుస్థాపన చేశారు. ఉత్త రాంధ్రలోని మూడు ఉమ్మడి జిల్లాలకు టీడీపీ ప్రభుత్వం ఎలాంటి ప్రయోజనకరమైన పని చేయలేదు అని చిన్న శ్రీను అన్నారు. ఎయిర్ పోర్టుకు ఏ టు జెడ్ అనుమతులన్నీ తెచ్చింది ఒక్క వైఎస్ జగన్ మాత్రమే.2015 నుంచి 2019 వరకు టీడీపీ హయాంలో ఎయిర్పోర్ట్ ఏ ఫార్మాలిటీ కూడా పూర్తి కాలేదు అని భోగాపురం ఎయిర్పోర్ట్ కోసం వైయస్.జగన్ ప్రభుత్వం 1200 కోట్ల రూపాయలు వెచ్చించింది అని చిన్న శ్రీను అన్నారు.నీటి సరఫరా కోసం రూ. 75 కోట్లు మరియు ఇతర అవసరాలకు రూ. 135 కోట్లు వైయస్.జగన్ ప్రభుత్వమే ఇచ్చింది. రీహా బిటేషన్, సెటిల్మెంట్ మరియు కనెక్టింగ్ రోడ్లకు నిధులు వైయస్. జగన్ హయాంలోనే ఇచ్చాం అని ఆయన అన్నారు. విశాఖ నగరం నుండి ఎయిర్పోర్ట్‌కు వెళ్లే రోడ్డు కోసం జగన్ కేంద్రంతో మాట్లాడి రూ. 7 వేల కోట్లు మంజూరు చేయిస్తే, కూటమి ప్రభు త్వం వచ్చి రెండు సంవత్సరాలైనా సిటీ కనెక్టివిటీ రోడ్డు పనులు ముందుకు సాగలేదు అని ఆయన అన్నారు. నిన్నటి రోజున మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కోసం వచ్చిన జన సందోహమే ఈ ప్రాంత అభివృద్ధికి వైఎస్ జగన్ చేసిన కృషికి నిదర్శనంగా నిలిచిందని చిన్న శ్రీను అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# సాల్మానుపురం పూర్తి బాధ్యత నాదే.. 40 ఏళ్ల సమస్యలకు పరిష్కారం చూపిస్తా : కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

## - సాల్మానుపురంలో 'రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం' ఇంటింటి ప్రచారం

## - సాదాబైనామా భూముల పట్టాల సమస్యల పరిష్కారానికి హామీ - స్థానికులకు పెన్షన్ల పంపిణీ





**బుచ్చి, (రాజధాని వార్తలు):** సాల్మానుపురం ప్రజలు నాలుగు దశాబ్దా లుగా ఎదురుచూస్తున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిం చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు గతవైసీపీ ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసిన సమస్యలను గుర్తించి ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని, ప్రజలకు ఇచ్చిన మాటను తప్పకుండా నిలబెట్టుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. శనివారం ఉదయం కోవూరు నియోజక వర్గంలోని పెనుబల్లి పంచాయతీ సాల్మానుపురంలో నిర్వహించిన 'రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం' ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం లబ్ధిదారులకు సామాజిక భద్రతా పెన్షన్లు పంపిణీ చేసి, స్థానికులను ఉద్దేశించి మాట్లాడారు.

**40 ఏళ్ల భూ సమస్యకు త్వరలో పరిష్కారం**

ఎన్నికల తర్వాత తొలిసారిగా సాల్మానుపురం వచ్చానని, 30కి పైగా ఇళ్లను సందర్శించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించానని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలంతా ప్రభుత్వ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేయడం ఆనందంగా ఉందన్నారు. సుమారు 40 ఏళ్ల క్రితం ఇక్కడ స్థిరపడిన కుటుంబాల భూములు ఇప్పటికీ సాదాబైనామా కిందనే ఉండటం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఈ సమస్యను ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లామని, భూములను 1-బీ రికార్డుల్లో నమోదు చేసేందుకు ప్రభుత్వం గతంలోనే జీవో జారీ చేసిందని, ప్రస్తుతం ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. 40 ఏళ్ల భూ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని ప్రశాంతి రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. సాల్మానుపురానికి నాలుగు దశాబ్దాలుగా స్మశానవాటిక లేకపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బంది లను ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే స్థానికులు సమస్యను వివరించడంతో వీపీఆర్ ఫౌండేషన్ సీఎస్ ఆర్ నిధుల ద్వారా రూ.10 లక్షలతో పనులు ప్రారంభించామని చెప్పారు. ప్రస్తుతం పనులు పూర్తిచేయడానికి మరో రూ.7 లక్షలు అవసరమని స్థానికులు కోరారని, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో మాట్లాడి ఆ నిధులు కూడా ఫౌండేషన్ ద్వారా మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సాలుమానమ్మ అమ్మవారిని దర్శించుకున్న సందర్భంగా ఆలయా నికి వెళ్లే మార్గంలో సీసీ రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు కోరారని, ఆ రోడ్డును కూడా మంజూరు చేయించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఊరి కట్టపై నివసిస్తున్న 15 ఎస్సీ కుటుంబాలకు త్వరలోనే ఇళ్ల పట్టాలు అందజేస్తామని, ఇప్పటికే గ్రామంలో రూ.20 లక్షలతో డ్రైనేజీ పనులు పూర్తి చేశామని చెప్పారు. '40 ఏళ్లుగా ఇన్ని సమస్యలు ఎందుకు పరిష్కారం కాలేదో అర్థం కావడం లేదు. ఇప్పుడు ప్రజల సమస్యలను ముఖ్యమంత్రి ఎంపీ జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఒక్కొక్కటిగా పరిష్కరిస్తాం. మీ ఎమ్మెల్యేగా ఏ సమస్యనూ వదిలిపెట్టను' అని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

**పెనుబల్లి పంచాయతీలో రూ.3.86 కోట్ల అభివృద్ధి**

గత రెండేళ్లలో పెనుబల్లి పంచాయతీలో మొత్తం రూ.3 కోట్ల 86 లక్షల 34 వేల విలువైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఇరిగేషన్ శాఖ ద్వారా రూ.76.64 లక్షలతో సాగునీటి కాలువల పునరుద్ధరణ, సదరన్ ఛానల్, కేటీఎస్ ఛానల్ అండ్ బలోపేతం, కొండాయగుంట కాలువపై పైపు కల్వర్టు పునర్నిర్మాణం, కాలువ గోడలు, కల్వర్టుల మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.59.80 లక్షలతో నాలుగు సీసీ రోడ్లు, విలేజ్ హెల్త్ సెంటర్ నిర్మాణం పూర్తిచేసినట్లు చెప్పారు. విద్యుత్ శాఖ ద్వారా రూ.94.54 లక్షలతో 109 ఇళ్లకు ఉచిత సోలార్ రూఫ్‌టాప్ కనెక్షన్లు, ఆరు డీటీఆర్‌లు, 11 కేవీ వీసీబీ ఏర్పాటు, ఆర్డీఎస్ఎస్ పథకం కింద 24 గంటల త్రీఫేజ్ విద్యుత్ సరఫరా, కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేపట్టినట్లు తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ద్వారా రూ.83.70 లక్షలతో సీసీ డ్రైన్లు, జల్ జీవన్ మిషన్ కింద తాగునీటి సదుపాయాలు, ఇంటింటికీ తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వీపీఆర్ ఫౌండేషన్ సీఎస్ఆర్ నిధులతో రూ.13.20 లక్షల వ్యయంతో స్మశానవాటిక పనులు, తాగునీటి పంపుసెట్లు, పైపులైన్ల ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. అదనంగా 70 కుటుంబాల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపా దనలు పంపగా, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పెనుబల్లిలో 10 కుటుంబాలు, సాల్మానుపురంలో 4 కుటుంబాలకు కలిపి రూ.18.46 లక్షల ఆర్థిక సాయం అందించామని వెల్లడించారు. అలాగే టీటీడీ శ్రీవాణి ట్రస్టు ద్వారా పెనుబల్లిలో భజన మం దిరాల నిర్మాణానికి రూ.40 లక్షలు మంజూరు చేయించామని తెలిపారు. యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పిం చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. యువ నేత నారా లోకేష్ ప్రకటించిన 20 లక్షల ఉద్యోగాల లక్ష్యం దిశగా అడుగులు వేస్తున్నామని చెప్పారు. ఇటీవల ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి ఇఫ్కో కిసాన్ సెజ్ ప్రతినిధులతో సమా వేశమయ్యామని, మూడు దశాబ్దాలుగా నిలిచిపోయిన సెజ్‌లో త్వరలో భారీ పరిశ్రమలు ఏర్పడి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు.


**సంక్షేమం ప్రతి ఇంటికీ చేరుతోంది**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి నెలా ఒకటో తేదీన ఇంటి వద్దకే పెన్షన్లు అందజేస్తున్నామని ప్రశాంతి రెడ్డి తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వృద్ధాప్య పెన్షన్‌ను రూ.4 వేలకు, దివ్యాంగులకు రూ.6 వేలకు, మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలకు పెంచామని చెప్పారు. తల్లికి వందనం, స్త్రీశక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం-2 కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు, మెగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉద్యోగాలు, మత్స్యకారుల సేవలో, ఆటో సేవలో వంటి పథకాలతో అన్ని వర్గాలకు మేలు చేస్తున్నామని పేర్కొన్నారు. రైతుల భూ సమస్యలను పరిష్కరిస్తూ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి సహా యనిధి ద్వారా కోవూరు నియోజకవర్గంలోనే రూ.10.50 కోట్లకు పైగా పేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించినట్లు వెల్లడించారు.

**భోగాపురం విమానాశ్రయం రాష్ట్ర అభివృద్ధికి మైలురాయి**

విజయనగరం జిల్లా భోగాపురంలో ప్రధానినరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభం కానున్న అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమా నాశ్రయం రాష్ట్ర అభివృద్ధిలో కీలక ఘట్టమని ఎమ్మెల్యే పేర్కొ న్నారు. రూ.4,750 కోట్ల వ్యయంతో 2,203 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక సాంకేతికతతో నిర్మించిన ఈ విమానాశ్రయాన్ని గడువుకు ముందే పూర్తి చేయడం ముఖ్యమంత్రి అనుభవం, సమర్థ నాయకత్వానికి నిదర్శనమని కొనియాడారు.ఈ కార్యక్ర మంలో వివిధ శాఖ అధికారులు. ఏ ఎంశీ చైర్మెన్ వంశీ కృష్ణ రెడ్డి స్థానిక టీడీపీ కూటమి నేతలు మహిళలు తదితరులు ఉ న్నారు.

# పథకాలను వివరిస్తూ టీడీపీ నేతలు ఇంటింటి ప్రచారం



**కొడవలూరు, (రాజధాని వార్తలు):** కొడవలూరు పంచాయతీ పరి ధిలోని 205వ బూత్‌లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిం చేందుకు శనివారం ఇంటింటి ప్రచారంను టీడీపీ నేతలు నిర్వహిం చారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదేశాల మేరకు కొడవలూరు మండల సామాజిక మాధ్యమాల కన్వీనర్ కోవూరు వెంకీ ఆధ్వర్యంలో ఈ కార్యక్ర మం జరిగింది. ఈ సందర్భంగా సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేసి, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, వాటి ప్రయోజనాలను ప్రజలకు వివరించారు.ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలను అందిస్తున్నారని కోవూరు వెంకీ తెలి పారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండాలమ్మపాలెం నీటి సంఘం అధ్యక్షుడు నక్క రమణయ్య, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# వరలక్ష్మీ వ్రతానికి భారీ ఏర్పాట్లు : కనక విజయలక్ష్మి

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట బడేలమ్మ చెరువు వద్దగల శ్రీ నవదుర్గ సహిత దుర్గా మల్లేశ్వర ఆలయంలో శ్రావణ మాస వరలక్ష్మి వ్రత పూజలకు భారీ ఏర్పాట్లు చేపడుతు న్నట్టు ఆలయ కార్యనిర్వహణ అధికారిణి, దేవి పుత్రిక కనక విజయలక్ష్మి చెప్పారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ శ్రావణ మాస సందర్భంగా ఆగస్టు 21వ తేదీన శుక్రవారం రోజున ఆలయంలో వర లక్ష్మీ వ్రత పూజలు అత్యంత వైభవంగా నిర్వహిస్తు న్నట్లు చెప్పారు. వరలక్ష్మీ వ్రతం రోజున అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరలు 316 చీరలను భక్తు లకు డ్రా పద్ధతుల ఎంపిక చేసి అందించనున్నట్టు చెప్పారు. అలాగే అమ్మవారి పసుపు, కుంకుమ, జాకెట్ ముక్కలు వాయినాలుగా పొందేందుకు ముత్తైదువులకు ఆలయంలో ప్రత్యేక కార్డులు అందిస్తున్నట్టు ఆమె చెప్పారు. ఆలయ పనివేళాలు ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ముత్తయిదువలు ఆలయానికి వచ్చి ఈ కార్డులను పొందవచ్చునన్నారు. ఒకే కుటుంబం లో ఎంత మంది అయినా స్వయంగా వచ్చి ఈ కార్డులు పొందవచ్చును అన్నారు.

వరలక్ష్మి వ్రతం రోజున జరిగే పూజల అనంతరం కార్డులు పొందిన ముత్తయిదువులందరికి ఘనమైన విందు భోజనం తోపాటు అమ్మవారి వాయినాలు, డ్రాప్ అద్దెదను ఎంపిక చేసిన వారికి ప్రత్యేక చీరలు అందించ నున్నట్టు చెప్పారు. భారీ సంఖ్యలో తరలివచ్చే మత్తయిదువులకు స్వాగతం పలికి, ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు ఆలయ వద్ద చేపడుతున్నట్టు ఆమె చెబుతూ ఈ పూజల్లో అధిక సంఖ్యలో మహిళ భక్తులు పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందాలని కనక విజయలక్ష్మి తెలిపారు.

## కోవూరు ఏఎంసీ నూతన ఛైర్మన్, సభ్యులతో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమావేశం





**కోవూరు, (రాజధాని వార్తలు):** నూతనంగా ఎన్నికైన కోవూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) ఛైర్మన్ వంశీకృష్ణారెడ్డి, వైస్ ఛైర్మన్ పాటూరి రమేష్‌బాబు, ఇతర సభ్యులు శుక్రవారం తమ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం నెల్లూరులోని వీపీఆర్ కార్యాలయంలో కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఛైర్మన్, వైస్ ఛైర్మన్, సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, సభ్యులు బాధ్యతలు స్వీకరించడం ఆనందంగా ఉందన్నారు. ప్రజల విశ్వాసానికి అనుగుణంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రతి పని, ప్రతి నియామకం, ప్రతి బాధ్యతను పారదర్శకంగా, అవినీతికి తావులేకుండా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజా సేవే ధ్యేయంగా పనిచేసే వారికి మాత్రమే ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ ఆధారిత డెల్టా ప్రాంతమైన కోవూరులో రైతుల ప్రయోజనాలే ప్రథమ ప్రాధాన్యంగా తీసుకుని ఏఎంసీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, సభ్యులు పనిచేయాలని సూచించారు. రైతులకు మార్కెటింగ్ సదుపాయాలు మరింత మెరుగుపడేలా, వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించేలా, రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వ్యవసాయ మార్కెట్ కమిటీ పని చేయాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో ఏఎంసీ కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఏఎంసీ ఛైర్మన్ వంశీకృష్ణారెడ్డి, వైస్ ఛైర్మన్ పాటూరి రమేష్‌బాబు, మార్కెట్ కమిటీ సభ్యులు ఉడత లక్ష్మి, దాసరి మురళి, బెజ్జం సునీత, చెరుకూరు హరిత, ఈడూరు చెన్నయ్య, పసుపులేటి నాగ భూషణం, వేనుంబాక మాధవమ్మ, బెల్లంకొండ రాధ, షేక్ జిలాని బాష, షేక్ మొబీన, సింగంశెట్టి లక్ష్మీ రాజ్యం, వూసూరు పాటి ప్రసాద్, సింహాద్రి శోభిత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తిరుపతిలో 'మై భారత్' కేంద్రం ఏర్పాటు

### - యువత నైపుణ్యాభివృద్ధి, నాయకత్వ శిక్షణకు కొత్త వేదిక

**తిరుపతి, (రాజధాని వార్తలు):** జిల్లాలో యువత నైపుణ్యాభివృద్ధి, నాయకత్వ లక్షణాల పెంపు, వ్యక్తిత్వ వికాసం, క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణకు తిరుపతిలో 'మై భారత్' కేంద్రం ఏర్పాటు కానుంది. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల మేరకు బాలాజీ కాలనీలోని యూత్ హాస్టల్‌ను మై భారత్-తిరుపతి ఆధ్వర్యంలోకి బదిలీ చేయాలని నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన యూత్ హాస్టల్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశంలో కలెక్టర్ అధ్యక్షత వహించి హాస్టల్ నిర్వహణ, భవిష్యత్ కార్యాచరణ, యువజన సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో యువజన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. కొత్తగా ఏర్పాటు కానున్న మై భారత్ కేంద్రం ద్వారా జిల్లా యువజన అధికారి, అకౌంట్స్ ఆఫీసర్‌తో పాటు 24 మంది జాతీయ యువ కార్యకర్తల సేవలు జిల్లాకు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. యూత్ హాస్టల్‌ను యువజన అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్ది వ్యక్తిత్వ వికాస శిక్షణలు, నాయకత్వ శిక్షణా శిబిరాలు, క్రీడా కార్యక్రమాలు, అడ్వెంచర్ క్యాంపులు, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. దీంతో జిల్లా లోని యువతకు నైపుణ్యాభివృద్ధి, నాయకత్వ సామర్థ్యాల పెంపు, సామాజిక బాధ్యతలపై అవగాహన పెంపొందే అవకాశాలు మరింత విస్తరించనున్నాయని కలెక్టర్ వివరించారు.సమావేశంలో డీఆర్వో నరసింహులు, జిల్లా యువజన అధికారి ప్రదీప్ కుమార్, సెట్విన్ సీఈఓ మోహన్ కుమార్, యూత్ హాస్టల్ మేనేజర్ పి.మోహన్ రెడ్డి,సంబంధిత శాఖల అధికారులు, యూత్ హాస్టల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




# కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధే ప్రతిపక్షాలకు మా సమాధానం : కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

### - నార్తురాజుపాళెంలో 'రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం' ఇంటింటి ప్రచారం

### - రెండేళ్లలో రూ.2.41 కోట్ల అభివృద్ధి, సంక్షేమం - రూ.45 కోట్ల నార్తురాజుపాళెం ఫ్లైఓవర్‌కు త్వరలో టెండర్లు

**కొడవలూరు /రాజుపాలెం, (రాజధాని వార్తలు):** అభివృద్ధి పనులు చేయకుండానే ప్రజల్లోకి వెళ్తున్నామని ప్రతిపక్ష నేతలు చేస్తున్న విమర్శలకు, రెండేళ్లలో చేసిన అభివృద్ధి పనులే సమాధానమని కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దాదాపుగా అమలు చేసి, అభివృద్ధి-సంక్షేమ ఫలితాలతోనే ప్రజల ముందుకు వస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం కోవూరు నియోజకవర్గంలోని నార్తురాజుపాళెంలో నిర్వహించిన 'రెండేళ్ల నమ్మకం-అభివృద్ధి, సంక్షేమం' ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానికులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు మేలు చేశామన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లులా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పాలన సాగిస్తోందని చెప్పారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రతి నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే సామాజిక భద్రతా పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. వృద్ధులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేల పెన్షన్ అందిస్తున్నామని చెప్పారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, దీపం-2, మత్స్యకారుల సేవలో, ఆటో సేవలో వంటి పథకాల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుస్తున్నామని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారమే మెగా డీఎస్సీ నిర్వహించి 16 వేల మందికి ఉద్యోగాలు కల్పించామని, వివాదాస్పద ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. రీసర్వేలు నిర్వహించి భూ సమస్యలను పరిష్కరిస్తున్నామని, అంగన్‌వాడీ సిబ్బందికి కూడా తల్లికి వందనం వర్తింపజేశామని తెలిపారు. పూర్తి స్థాయి ఫీజు రీయింబర్స్‌మెంట్, అన్నా క్యాంటీన్లు, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని చెప్పారు. రాష్ట్రం తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో ఉన్న సమయంలో కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిందని, అయినప్పటికీ రెండేళ్లలోనే దాదాపు అన్ని ఎన్నికల హామీలను అమలు చేశామని తెలిపారు. ఇంకా మూడేళ్ల పాటు ప్రజలకు మరింత మేలు చేసే కార్యక్రమాలను అమలు చేస్తామని చెప్పారు. కూటమి నాయకులు ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ పనితీరును వివరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.





**నార్తురాజుపాళెంలో రూ.2.41 కోట్ల అభివృద్ధి**

గత రెండేళ్లలో నార్తురాజుపాళెం పంచాయతీలో వివిధ శాఖల ద్వారా మొత్తం రూ.2.41 కోట్ల విలువైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇరిగేషన్ శాఖ ద్వారా రూ.17 లక్షలతో గుర్రపుడెక్క తొలగింపు, రెగ్యులేటర్ మరమ్మతులు చేపట్టగా, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ.87 లక్షలతో మూడు సీసీ రోడ్లు, రెండు విలేజ్ హెల్త్ క్లినిక్‌లు నిర్మించారు. విద్యుత్ శాఖ ద్వారా రూ.79 లక్షలతో ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద 40 ఇళ్లకు సోలార్ రూఫ్‌టాప్ కనెక్షన్లు కల్పించారు. ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ద్వారా రూ.16 లక్షలతో తాగునీటి పైపులైన్లు, బోరు, పంపుసెట్ ఏర్పాటు చేశారు. వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీఎస్ఆర్ నిధులతో రూ.20 లక్షల వ్యయంతో జెడ్పీ హైస్కూల్లో వాటర్ ప్లాంట్, అదనపు తరగతి గదులు, వంటగది పునరుద్ధరణ చేపట్టారు. అదేవిధంగా సొంత ఇంటి స్థలాలు ఉన్న 47 కుటుంబాల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 20 పేద కుటుంబాలకు రూ.22 లక్షల ఆర్థిక సాయం అందించినట్లు వెల్లడించారు.

**త్వరలో రూ.45 కోట్లతో ఫ్లైఓవర్**

నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో నార్తురాజుపాళెం ఫ్లైఓవర్ నిర్మాణానికి రూ.45 కోట్లతో త్వరలో టెండర్లు పిలవనున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. అదేవిదంగా నార్తురాజుపాళెం-తాటాకులదిన్నె రోడ్డుకు రూ.2.80 కోట్లతో పనులు కొనసాగుతున్నాయని, టపాతోపు-కోవూరు రోడ్డు ప్యాచ్ వర్క్‌కి రూ.25 లక్షలు ఇప్పటికే మంజూరయ్యాయని చెప్పారు. రైతులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించేలా ఏఎంసీ ఆధ్వర్యంలో రైతు బజార్ ఏర్పాటుకు అనుమతులు లభించాయని, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. ఇంటింటి ప్రచారం సందర్భంగా స్థానికులు రోడ్లు, కాలువల నిర్మాణంపై సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ఇప్పటికే ఒక రోడ్డు మంజూరైందని, త్వరలోనే పనులు పూర్తి చేస్తామని తెలిపారు. కాలువల నిర్మాణ పనులను కూడా వేగంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతిపక్ష నేతలు అనవసర విమర్శలు చేస్తున్నారని, ప్రజలే తమ ప్రభుత్వ పనితీరుకు సాక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. గత ఐదేళ్లలో భయాందోళనల మధ్య జీవించిన ప్రజలకు ఇప్పుడు కూటమి ప్రభుత్వ పాలనపై నమ్మకం, విశ్వాసం ఏర్పడిందన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగత విభేదాలు ఉన్నా అంతిమంగా అందరూ తెలుగుదేశం పార్టీ కోసం కలిసి పనిచేయాలనే భావనతో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు. టీడీపీ మండలం అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు ఏ ఎమ్ సీ చైర్మెన్ బెజవాడ వంశీ కృష్ణ రెడ్డి. మంది పాటి ప్రవీణ్, రెడ్డి రాష్ట్ర టీడీపీ నేత జీ వి ఎన్ శేఖర్ రెడ్డి. కూటమి నాయకులు, నాశం ప్రసాద్,తదితరులు ఉన్నారు.

# కోవూరు ఏఎంసీ నూతన ఛైర్మన్, సభ్యులతో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సమావేశం

**నెల్లూరు /కోవూరు, (రాజధాని వార్తలు):** నూతనంగా ఎన్నికైన కోవూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) ఛైర్మన్ వంశీకృష్ణారెడ్డి, వైస్ ఛైర్మన్ పాటూరి రమేష్‌బాబు, ఇతర సభ్యులు శుక్రవారం తమ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం నెల్లూరులోని వీపీఆర్ కార్యాలయంలో కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఛైర్మన్, వైస్ ఛైర్మన్, సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, సభ్యులు బాధ్యతలు స్వీకరించడం ఆనందంగా ఉందన్నారు. ప్రజల విశ్వాసానికి అనుగుణంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రతి పని, ప్రతి నియామకం, ప్రతి బాధ్యతను పారదర్శకంగా, అవినీతికి తావులేకుండా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజా సేవే ధ్యేయంగా పనిచేసే వారికి మాత్రమే ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ ఆధారిత డెల్టా ప్రాంతమైన కోవూరులో రైతుల ప్రయోజనాలే ప్రథమ ప్రాధాన్యంగా తీసుకుని ఏఎంసీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, సభ్యులు పనిచేయాలని సూచించారు. రైతులకు మార్కెటింగ్ సదుపాయాలు మరింత మెరుగుపడేలా, వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించేలా, రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వ్యవసాయ మార్కెట్ కమిటీ పనిచేయాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో ఏఎంసీ కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఏఎంసీ ఛైర్మన్ వంశీకృష్ణారెడ్డి, వైస్ ఛైర్మన్ పాటూరి రమేష్‌బాబు, మార్కెట్ కమిటీ సభ్యులు ఉడత లక్ష్మి, దాసరి మురళి, బెజ్జం సునీత, చెరుకూరు హరిత, ఈడూరు చెన్నయ్య, పసుపులేటి నాగ భూషణం, వేనుంబాక మాధవమ్మ, బెల్లంకొండ రాధ, షేక్ జిలాని బాష, షేక్ మొబీన, సింగంశెట్టి లక్ష్మీ రాజ్యం, వూసూరుపాటి ప్రసాద్, సింహాద్రి శోభిత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# ఇంటింటికీ కార్యక్రమంలో నెల్లూరు ప్రథమ స్థానం

### - రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

### - జిల్లా టీడీపీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీనేతలు, ప్రజా ప్రతినిధులు. మంత్రులు, ఎమ్మెల్యే లు ఎంపీలు అందరూ టీడీపీ బలోపేతం కు గట్టి కృషి చేసి రాష్ట్ర స్థాయిలో నెల్లూరు ను మొదటి స్థానములో నిలబెట్టిన ప్రతి ఒక్కరికి నెల్లూరు పార్ల మెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి అన్నారు కార్యాలయం నుండి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలుగు దేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి ఈ క్రింది సమాచారాన్ని తెలియచేశారు. తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు ఈనెల 27 వ తేదీ నుండి జరుగుతున్న ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమములో రాష్ట్రం లోనే నెల్లూరు పార్లమెంట్ ప్రథమ స్థానంలో నిలిచింది.నెల్లూరు పార్లమెంట్ పరిధిలో మొత్తం 5,70,213 ఇళ్లు ఉండగా జూలై 31 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు 20 శాతం అంటే 1,19 ,744 ఇళ్లను సందర్శించారు. దీంతో ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఇంటింటికి వెళ్లి ప్రజలను కలసి రెండేళ్ల పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, అదేవిదంగా ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నారు. ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపిన గౌరవ మంత్రిలకు, పార్లమెంట్ సభ్యులు శాసనసభ్యులకు పార్టీ శ్రేణులు అందరికీ తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ కమిటీ తరుపున ధన్యవాదాలు తెలియచేసారు.



# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- , అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎక్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మీ సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్‌పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# ఉత్తరాంధ్ర... ఇకపై ఉత్తమ ఆంధ్ర

(మొదటి పేజీ తరువాయి)

సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్‌ను ప్రారంభించిన అనంతరం చెక్-ఇన్ హాల్, ఆధునిక ప్రయాణికుల సదుపాయాలు, సాంకేతిక వ్యవస్థలను పరిశీలించారు. విమానాశ్రయ మాస్టర్ ప్లాన్, ఏవియేషన్ హబ్, ఏవియేషన్ ఎడ్యుసిటీ నమూనాలను జీఎంఆర్ ప్రతినిధులు వివరించారు. టెర్మినల్‌లో ఏర్పాటు చేసిన భారీ వీడియో వాల్‌లో ప్రదర్శించిన ఉత్తరాంధ్ర చరిత్ర, ప్రముఖ పుణ్యక్షేత్రాలు, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధానమంత్రికి వివరించారు. విమానాశ్రయ ప్రాంగణంలోని తెలుగు కళా సంపదను ప్రతిబింబించే కళాఖండాలను ప్రధాని ఆసక్తిగా తిలకించారు. టెర్మినల్ నుంచి ఓపెన్‌టాప్ జీపులో సభా వేదికకు చేరుకునే మార్గం మధ్యలో గిరిజన మహిళలు.. విద్యార్థి నులు చేసిన థింసా నృత్యంతో ప్రధాని నరేంద్ర మోదీకి స్వాగత పలికారు. సభా ప్రాంగణానికి చేరుకున్న ప్రధానమంత్రికి ప్రజలు జాతీయ జెండాలు ఊపుతూ కరతాళధ్వనులతో స్వాగతం పలికారు. సభా వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పొందూరు ఖాదీ శాలువాతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఘనంగా సత్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కలిసి ఉత్తరాంధ్ర కళా వైభవానికి ప్రతీక అయిన బొబ్బిలి వీణను ప్రధానమంత్రికి జ్ఞాపికగా అందజేశారు. ఓపెన్ టాప్ జీపులో ప్రధాని మోదీ వెంట ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఉన్నారు. వేదికపై గవర్నర్ అబ్దుల్ నజీర్, గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజు, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస వర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర88 మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**చంద్రబాబు కృషితోనే ఏపీకి పెట్టుబడుల వెల్లువ: ప్రధాని ప్రశంసలు**

రాత్రింబవళ్లు కష్టపడి పరిశ్రమలను ఆకర్షించేందుకు సీఎం చంద్రబాబు చేస్తున్న కృషి ఫలితంగానే రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తున్నాయని ప్రధాని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డబుల్ ఇంజిన్ సర్కార్‌లో కీలక భాగస్వాములుగా ఉన్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లతో సమన్వయం చేసుకుంటూ పని చేస్తున్నామని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పెట్టుబడులు-ఉపాధి-అభివృద్ధి అనే లక్ష్యంతోనే ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ప్రధాని అన్నారు. పెట్టుబడులు పెరిగితే ఉత్పత్తి పెరుగుతుందని, ఉత్పత్తి పెరిగితే ఎగుమతులు పెరుగుతాయని, ఎగుమతులు పెరిగితే ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని, చివరికి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. అదే అభివృద్ధి నమూనాను ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం వేగవంతమైన అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని ప్రధాని మోదీ ప్రశంసించారు.

# కోవూరులో రూ.10.24 కోట్లతో రోడ్లకు ఆమోదం

## - చెల్లాయపాళెం బీటీ రోడ్డుకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి శంకుస్థాపన - రూ.1.42 కోట్లతో 2.33 కి.మీ. బీటీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం - కోవూరు నియోజకవర్గంలో రూ.770 కోట్ల విలువైన అభివృద్ధి పనులు

**బుచ్చి, (రాజధాని వార్తలు):** ప్రజల అవసరాలకు అనుగుణంగా రహదారుల మౌలిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడమే లక్ష్యంగా అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్తున్నామని తెలిపారు. శనివారం ఉదయం చెల్లాయపాళెంలో ఎన్‌హెచ్-67 నుంచి చెల్లాయపాళెం-పల్లిపాళెం వయా హరిజనవాడ, చింతోపు వరకు 2.33 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ.1.42 కోట్ల అంచనా వ్యయంతో ఈ రహదారిని నిర్మించనున్నారు. అనంతరం స్థానికులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు.

**ప్రజల వద్దకే వెళ్లి అభివృద్ధిని వివరిస్తున్నాం**

రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న 'రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం' ఇంటింటి ప్రచార కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూనే, వారి సమస్యలను నేరుగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. 'ఇప్పటి వరకు కోవూరు నియోజక



నుంచి ఇనమడుగు రోడ్డు వయా ఎన్టీఆర్ నగర్, పడుగుపాడు వరకు 2.62 కి.మీ. మేర రూ.1.44 కోట్లతో పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కొడవలూరు మండలంలో గండవరం నుంచి పెయ్యలపాళెం వరకు 4.74 కి.మీ. రోడ్డును రూ.2.36 కోట్లతో మంజూరైందని, బుచ్చిరెడ్డిపాళెం మండలంలో సున్నపుబట్టి ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి వవ్వేరు వరకు 2.64 కి.మీ. రోడ్డును రూ.1.78 కోట్లతో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఎన్‌హెచ్-67 నుంచి వవ్వేరు వయా ఎస్టీ కాలనీ వరకు రూ.1.33 కోట్లతో, ఎన్‌హెచ్-67 నుంచి చెల్లాయపాళెం-పల్లిపాళెం వయా హరిజనవాడ, చింతోపు వరకు రూ.1.42 కోట్లతో పనులు చేపట్టనున్నట్లు వివరించారు. ఈ రహదారులన్నింటి నిర్మాణ పనులను త్వరలో ప్రారంభించి, నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. కోవూరు నియోజకవర్గంలో ఈ స్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు సహకరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌కి కోవూరు ప్రజల తరపున ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం నియోజకవర్గవ్యాప్తంగా కొనసాగుతున్న 'రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం' ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే అన్నారు.

**కోవూరు రహదారులకు మహర్దశ**

కోవూరు నియోజకవర్గంలో ప్రజల రవాణా సౌకర్యాలను మెరుగుపరిచేందుకు రూ.10 కోట్ల 24 లక్షల వ్యయంతో ఆరు ప్రధాన పంచాయతీరాజ్ రోడ్లకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఎమ్మెల్యే వెల్లడించారు. కోవూరు మండలంలో ముదివర్తి ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి జమ్మిపాళెం వరకు 3.48 కి.మీ. రహదారి రూ.1.91 కోట్లతో మంజూరైందని తెలిపారు. అలానే ఓల్డ్ ఎంసీ రోడ్డు నుంచి ఇనమడుగు రోడ్డు వయా ఎన్టీఆర్ నగర్, పడుగుపాడు వరకు 2.62 కి.మీ. మేర రూ.1.44 కోట్లతో పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కొడవలూరు మండలంలో గండవరం నుంచి పెయ్యలపాళెం వరకు 4.74 కి.మీ. రోడ్డును రూ.2.36 కోట్లతో మంజూరైందని, బుచ్చిరెడ్డిపాళెం మండలంలో సున్నపుబట్టి ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి వవ్వేరు వరకు 2.64 కి.మీ. రోడ్డును రూ.1.78 కోట్లతో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఎన్‌హెచ్-67 నుంచి వవ్వేరు వయా ఎస్టీ కాలనీ వరకు రూ.1.33 కోట్లతో, ఎన్‌హెచ్-67 నుంచి చెల్లాయపాళెం-పల్లిపాళెం వయా హరిజనవాడ, చింతోపు వరకు రూ.1.42 కోట్లతో పనులు చేపట్టనున్నట్లు వివరించారు. ఈ రహదారులన్నింటి నిర్మాణ పనులను త్వరలో ప్రారంభించి, నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.

కోవూరు నియోజకవర్గంలో ఈ స్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు సహకరిస్తున్న ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రిపవన్ కళ్యాణ్, మంత్రినారా లోకేష్ కోవూరు ప్రజల తరపున ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం నియోజకవర్గ వ్యాప్తంగా కొనసా గుతున్న 'రెండేళ్ల నమ్మకం-అభివృద్ధి, సంక్షేమం' ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే అన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan